ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 23-10- 2026 | సంపుటి: 17, సంచిక: 202, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే

బాధ్యత నాది

పండుగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



జరిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశాం - బీసీ కుల గణన చేపట్టాం...

పీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్ ను డీసీసీ ప్రెసిడెంట్ గా నియమించా

శ్రీహరి కి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చా.. మంత్రిని చేశా - నీలం మధు కి ఎంపీ ఎంపీ టికెట్ ఇచ్చా

ముదిరాజ్ లకు ఎంఎల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సూచిస్తున్నా

ప్రభుత్వంలో ముదిరాజ్ లను భాగస్వాములను చేసే బాధ్యత నాదన్న సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాకలం) : తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని.. వారు విశ్వాసనీయమైన వారని కొనియాడారు. భూస్వాములు పేదల భూములను ఆక్రమిస్తే పండుగ సాయన్న ఎదురుతిరిగారని చెప్పారు. పండుగ సాయన్నను అన్యాయంగా హత్య చేశారని.. ఆయన చనిపోయి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో పండుగ సాయన్న పాటలు వినిపిస్తున్నాయని తెలిపారు.

పండుగ సాయన్న పేదలకు అండగా నిలిచారు..

నాడు ఎన్టీఆర్ హయాంలో రూ.2లకు కిలో బియ్యం ఇస్తే.. తాము ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారు - ఎంపీ అరవింద్



నిజామాబాద్ అక్టోబరు 22 (ప్రజాకలం) : తెలంగాణలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ. 50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రాప్ హాలిడే గురించి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల డిజైన్ల మార్పుల వెనుక భారీ అవినీతి ఉందని ఆయన ఆరోపించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



ఎల్‌నినో వచ్చినా.. విద్యుత్ కొరత రాకుండా

పటిష్ట చర్యలు

- రోజువారీ విద్యుత్ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు పెంచాలి
- యాదాద్రి ప్లాంట్‌లో రెండు యూనిట్లకు కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా
- మూతపడిన పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం
- థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాకలం) : ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం, రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రానున్న రబీ, వేసవి సీజన్లలో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు

తరువాయి 2వ పేజీలో...

నషా ముక్త్ భారత్.. వికసిత్ భారత్ నినాదంతో

అలయ్ బలయ్

- కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయతకు వేదిక
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాకలం) : కుల, మత, రాజకీయ, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరూ ఒకచోట చేరి ఆత్మీయతను పంచుకునే వేదికగా అలయ్ బలయ్ నిలుస్తోందని పలువురు వక్తలు కొనియాడారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే విజయదశమి వేడుకల సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమం శుక్రవారం

తరువాయి 2వ పేజీలో...

'సర్'పై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి


- కాంగ్రెస్ ఆరోపణలకు క్షేత్రస్థాయిలోనే సమాధానం ఇవ్వాలి
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- హైదరాబాద్‌లో నవంబరు 1న మహా పాదయాత్రకు సన్నాహాలు



హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజా కలం ప్రతినిధి): సర్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి తిప్పికొట్టాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. సర్‌పై వాస్తవాలను ప్రజలకు వివరించి, అపోహలను తొలగించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నవంబరు 1న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న మహా పాదయాత్ర సన్నాహక సమావేశం గురువారం జరిగింది.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

ముందస్తు కార్యాచరణ

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత

వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక

యాసంగిలో వరి సాగును ప్రోత్సహించవద్దు - ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి

ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి

భూగర్భ జలాల పరిరక్షణ, కూరగాయల సాగు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా కలం): ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని, ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే రానున్న ఎనిమిది నెలల్లో వర్షం పడకపోవచ్చనే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ), చెరువులు, ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణ తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా ఉన్నాయని, జగిత్యాల జిల్లాలోనూ నీటి వినియోగంపై ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు మండల స్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అవసరమైతే పొరుగు రైతుల బోర్ల నుంచి నీటిని అందించే అవకాశాలను పరిశీలించి, రైతుల మధ్య సమన్వయం కల్పించాలని తెలిపారు. రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, రైతులు ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. యాసంగి పంటల ప్రణాళికను ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా మార్చి గా సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఆర్ఎస్పీ నుంచి యాసంగి పంటలకు నీరు విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తూ, బోరు నీరు అందుబాటులో ఉన్నా వరి సాగుకు వెళ్లవద్దని

తరువాయి 7వ పేజీలో...

నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు

ఆహార భద్రత

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



- ఖేత్ బచావో అభియాన్‌తో భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయానికి శ్రీకారం
- రసాయన ఎరువులు, పురుగుమందులను శాస్త్రీయ పద్ధతుల్లోనే వినియోగించాలి
- ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలి
- సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి
- పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్‌కు వినియోగించాలి.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

హైదరాబాద్, అక్టోబరు 22 (ప్రజాకలం) : నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కల్పించగలమని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోకుండా వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు సాధించడం సాధ్యం కాదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేల సారాన్ని పరిరక్షించడం, పంట భూములను సంరక్షించడం, ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమంతో పాటు భవిష్యత్ వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకొని భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల పరిరక్షణ, భూసార పరీక్షలు, నీటి పొదుపు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పంట వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై రైతులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే వ్యవసాయ పద్ధతుల్లో శాస్త్రీయ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, ఋతుపవనాల తగ్గుదల, భూతాపం పెరుగుదల, వర్షపాతం అసమానతలు, వర్షాలు సకాలంలో కురవకపోవడం వంటి పరిస్థితులు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల్లోనే ఉపయోగించాలని మంత్రి స్పష్టం చేశారు. అధిక మోతాదుల్లో రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని తెలిపారు. పంటల్లో రసాయనాల అవశేషాలు పెరిగితే ఆహార నాణ్యత, భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ,

తరువాయి 2వ పేజీలో...

మా ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే
బాధ్యత నాది

మొదటి పేజీ తరువాయి...

గురువారం హైదరాబాద్‌లో పండుగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. నిజాం హయాంలో దొరలు.. పేదల భూములను ఆక్రమిస్తుంటే వారికి అండగా పండుగ సాయన్న నిలిచారని ప్రశంసించారు. దొరలకు వ్యతిరేకంగా తాను ఓ దళాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సాయన్న ప్రజలకు ధాన్యం పంచడమే కాదని, పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారని కొనియాడారు. ఆయనను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్దఎత్తున నిధులు చెల్లించి విడిపించారని తెలిపారు.

మా ప్రభుత్వం కులగణన చేపట్టింది..

బ్రిటిష్ హయాంలో కులగణన చేశారని.. వందేళ్ల తర్వాత తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. కులగణన చేసినందుకనే ఈ రోజు బలంగా ప్రతి కులం.. తమ గళం వినిపిస్తోందని అన్నారు. ఎవరైనా కులగణనలో తమ జనాభా తక్కువగా ఉందని భావిస్తే పూర్తి వివరాలిస్తే లెక్కలను సవరిస్తామని చెప్పారు. లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చలేకపోయారని అన్నారు. ఈ అంశంపై వచ్చే క్యాబినెట్ భేటీలో చర్చిస్తామని మాటిచ్చారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో అధ్యయనం చేయిస్తామని వెల్లడించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందని తెలిపారు.

జఠిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశాం..

జఠిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. బీసీ కులగణన చేపట్టామని అన్నారు. తాను గతంలో టీపీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించానని తెలిపారు. శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చానని.. మంత్రిని చేశానని వ్యాఖ్యానించారు. నీలం మధుకు ఎంపీ టికెట్ ఇచ్చానని తెలిపారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం..

గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమానికి.. తమ పాలనలో రెట్టింపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ వచ్చాక రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించామని తెలిపారు. గత పాలకులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్నల చరిత్రను కనుమరుగు చేశారని అన్నారు.

ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తామని తెలిపారు. పండుగ సాయన్న, గద్దర్, అందెశ్రీ వంటి వారు జీవితమంతా సమాజం కోసమే జీవించారని కొనియాడారు. బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమని.. ఆ ఎన్నికల్లో రాహుల్‌కి అండగా ముదిరాజ్‌లు నిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో కలవడం ఖాయమని అరవింద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గడ్డం పెంచుకున్నంత మాత్రాన ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 2029 ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రాజకీయంగా గల్లంతు చేస్తామని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుందని అన్నారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా పసుపు రైతులకు క్వింటాల్‌కు రూ.50 వేల ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. అవసరమైతే ఈ హామీపై బాండ్ పేపర్ రాసి ఇస్తానని అన్నారు. మరోవైపు, తెలంగాణలో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలు నిలిచిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అరవింద్ ఆరోపించారు. నిజామాబాద్‌లోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం విషయంలో త్వరలో ఆందోళన చేపడతామని ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. రైతుల సమస్యలు, సాగునీటి ప్రాజెక్టులు, పసుపు ధరలు, మాధవనగర్ ఆర్వోబీ అంశాలపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

ఎల్‌నినో వచ్చినా.. విద్యుత్ కొరత రాకుండా పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి...

పెంచేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా బొగ్గు సరఫరా నవంబర్ నుంచి ప్రారంభం అవుతుందని వెల్లడించారు.విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ''ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిట్‌ను పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. "టీజీజెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల రోజు వారీ సగటు ఉత్పత్తి 2024–25 సంవత్సరంలో 65.90 మిలియన్ యూనిట్లు, 2025–26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 76.46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రోజుకు 14.51 మిలియన్ యూనిట్ల మేర, సుమారు 19 శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి" జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని భట్టి విక్రమార్క ఆదేశించారు.

మూతపడిన పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిల చెల్లింపును సులభతరం చేసి, వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని, విద్యుత్ బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని TGSPDCL, TGNPDCL సీఎండీలను డిప్యూటి సిఎం ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపిణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో తదితర సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూలుకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జెన్‌కో సీఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఆర్పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతం పోట్రు తదితరులు పాల్గొన్నారు.

నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత

మొదటి పేజీ తరువాయి...

సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానాలను అనుసరించాలని సూచించారు.

ప్రతి రైతు తప్పనిసరిగా తన వ్యవసాయ భూమికి భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. నేలలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకొని, ఏ పంటకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో అవసరమో నిర్ధారించుకున్న తర్వాతే వాటిని వినియోగించాలని సూచించారు. దీనివల్ల అనవసరమైన ఎరువుల ఖర్చును తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామం, ప్రతి రైతు భూమికి సంబంధించిన భూసార పరీక్షల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేసి, రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులకు అవసరమైన సలహాలు అందించాలని, నేల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని బలోపేతం చేయాలని సూచించారు. రైతులను సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించడంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలని మంత్రి పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులు, జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి వంటి విధానాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కేవలం సూచనలు ఇవ్వడమే కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసి, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించేలా మార్గనిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో నీటి వినియోగంలో రైతులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని, నీటి ప్రతి చుక్కను సమర్థవంతంగా వినియోగించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో భూమి రకం, నీటి వసతి, స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి రెండు మూడు తడులతో పండే స్వల్పకాలిక పంటలు, అపరాల పంటలను సాగు చేసుకునేలా రైతులకు సలహాలు ఇవ్వాలని సూచించారు. రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించే దిశగా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రాంతానికి అనుకూలమైన ఉద్యాన పంటలను సాగు చేసే అవకాశాలను రైతులకు వివరించాలని సూచించారు. రైతులు పెట్టుబడి వ్యయం తగ్గించడం, నీటిని ఆదా చేయడం, పంటకు మార్కెట్‌లో లభించే ధర, నికర ఆదాయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం చేయాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకునే చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని, పొలాల్లోకి నీరు ఇంకేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, నేల కోత నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాగుల్లో ఇసుకను అధికంగా తీయడం వల్ల నీటి నిల్వలు, భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటూ, సహజ నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. పంట కోతల అనంతరం మిగిలే వ్యర్థాలను కాల్చివేయడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడంతో పాటు గాలి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని మంత్రి తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చకుండా వాటిని మల్చింగ్‌కు వినియోగించాలని, నేలలో తేమ నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట వ్యర్థాలను సక్రమంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పంట అవశేషాలను పశుగ్రాసంగా ఉపయోగించుకునే అవకాశాలను కూడా రైతులు పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణను విస్తృతంగా వినియోగించడం ద్వారా రైతుల శ్రమ, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించవచ్చని మంత్రి అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అర్హులైన రైతులతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పీఓలు) కూడా వ్యవసాయ పనిముట్లు అందిస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు సమూహాల ద్వారా వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి తీసుకురావడం వల్ల సాగు పనులు సకాలంలో పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఖేత్ బచావో అభియాన్‌ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, వ్యవసాయ భూముల పరిరక్షణకు నిరంతరం కొనసాగాల్సిన ఉద్యమంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారులు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించి, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ఎప్పటికప్పుడు శాస్త్రీయ సాంకేతిక సలహాలు అందిస్తూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించాలని తెలిపారు. నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, సేంద్రీయ వ్యవసాయం, పంట వ్యర్థాల సమర్థ వినియోగం వంటి అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత స్థిరమైన, లాభదాయకమైన రంగంగా తీర్చిదిద్దవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతులు ప్రకృతి వనరులను కాపాడుకుంటూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ తెలివిగా వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయ భూములను సంరక్షించడం, నేల సారాన్ని పెంపొందించడం, నీటి వనరులను కాపాడుకోవడం వంటి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఖేత్ బచావో అభియాన్‌ను విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

పత్తి కొనుగోళ్లకు సర్వం సిద్ధం..

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి ఆదేశం
- పత్తి రైతుకు ధరల భరోసా కల్పించాలి.. అధికారులకు తుమ్మల దిశానిర్దేశం
- పత్తి మార్కెట్లలో ధరల వ్యత్యాసంపై సమీక్ష.. స్పిన్నింగ్, ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తరణకు చర్యలు చేపట్టాలి

హైదరాబాద్, అక్టోబర్ 22: రాష్ట్రంలో 2026–27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోలు కేంద్రాలను గత ఏడాది మాదిరిగానే ప్రారంభించి, రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో మార్కెటింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి అంచనాలు, మార్కెట్ ధరలు, సీసీఐ కొనుగోళ్లకు చేసిన ఏర్పాట్లు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడటం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత 2026–27 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 48.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 29.43 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. గత సీజన్‌లో 50.73 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, 28.33 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది.

దేశవ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 271.06 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 133.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా. గత సీజన్‌లో 148.02 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం సహా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పత్తి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్రంలో కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు.

కనీస మద్దతు ధర రూ. 8,667.. రైతులకు ధరల భరోసా

కేంద్ర ప్రభుత్వం 2026–27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.8,667గా ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణలో పత్తి మోడల్ మార్కెట్ ధర సుమారు రూ.9,000గా ఉందని అధికారులు వివరించారు. ఇది కనీస మద్దతు ధర కంటే రూ.333 అధికం. మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా ఉన్నప్పుడు రైతులు బహిరంగ మార్కెట్లో విక్రయించుకోవచ్చని, ధరలు తగ్గి కనీస మద్దతు ధర కంటే దిగువకు వచ్చినప్పుడు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పత్తిలో తేమ శాతం, నాణ్యత ఆధారంగా సీసీఐ నిబంధనల ప్రకారం కొనుగోలు ధర నిర్ణయిస్తారని, రైతులు పత్తిని విక్రయించే ముందు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతాన్ని పరిశీలించుకోవాలని సూచించారు.

నషా ముక్త్ భారత్.. వికసిత్ భారత్ నినాదంతో
అలయ్ బలయ్

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా జరిగింది. మాజీ గవర్నర్, అలయ్ బలయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర గవర్నర్ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్‌చంద్ కటారియా, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

వైరుధ్యాలను పక్కనపెట్టి ఆత్మీయంగా కలవాలి

అలయ్ బలయ్ కార్యక్రమం ద్వారా తమ మధ్య ఉన్న వైరుధ్యాలను పక్కనపెట్టి ఒకరికొకరు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని బండారు దత్తాత్రేయ అన్నారు. విజయదశమి చెడుపై సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటూ కలిసి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

మాదకద్రవ్య రహిత భారత్.. అభివృద్ధి చెందిన భారత్

'మాదకద్రవ్య రహిత భారత్.. అభివృద్ధి చెందిన భారత్' నినాదంతో ఈసారి అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దత్తాత్రేయ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ అంటే ఆత్మగౌరవం...తెలంగాణ అంటే కేవలం ప్రాంతం కాదని.. ఆత్మగౌరవానికి ప్రతీక అని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్మన్ బండారు విజయలక్ష్మి అన్నారు. అన్యాయాన్ని ఎదుర్కొనే స్ఫూర్తి తెలంగాణ ప్రజల సొంతమని పేర్కొన్నారు. తెలంగాణ డప్పులు, సాంస్కృతిక ప్రదర్శనల్లో కనిపించే ప్రత్యేకత మరెక్కడా కనిపించదన్నారు. తెలంగాణ వంటకాల రుచికి సాటిలేదని అన్నారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్

2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఆకలి, దప్పిక లేని దేశాన్ని.. అవినీతికి, అకృత్యాలకు తావులేని సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. బ్రిటిష్ పాలకులు మన మధ్య ఉన్న విభేదాలను ఉపయోగించుకుని దేశాన్ని పాలించి బానిసలుగా మార్చారని గుర్తుచేశారు. మన సంస్కృతిని దెబ్బతీసేందుకు ప్రయత్నించారని అన్నారు. మనిషికి మనిషికి మధ్య ప్రేమను పంచేది అలయ్ బలయ్ అని పేర్కొన్నారు. మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లే వేదికగా ఇది నిలుస్తోందన్నారు.దేశానికి, సమాజానికి ఐక్యత అత్యంత అవసరమని చెప్పారు. ప్రకృతితో కలిసి జీవించే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. భారతీయులంతా సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాతృభాష తెలుగును కాపాడుకోవాలని, మాతృభాష మన కంటి చూపు వంటిదని అన్నారు.

ఐక్యతకు ప్రతీక అలయ్ బలయ్

ఇరవై ఏళ్లుగా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలందరి ఐక్యతకు ఇది చిహ్నంగా నిలిచిందన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమంగా అలయ్ బలయ్ ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు.

మానవత్వమే అన్నింటికంటే గొప్పది

అన్ని సిద్ధాంతాల కంటే మానవత్వమే గొప్పదని చెప్పే వేదిక అలయ్ బలయ్ అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారతదేశం విభిన్న జాతులు, సంస్కృతులు, కులాలకు నిలయమని పేర్కొన్నారు. అందరూ కలిసిమెలిసి ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలయ్ బలయ్ రాజకీయాలకు అతీతంగా నిలిచే వేదిక అని తెలిపారు. ప్రతి పండుగకు ఒక ప్రత్యేక సంప్రదాయం ఉంటుందని, అలయ్ బలయ్ ద్వారా 'మనమంతా ఒక్కటే' అనే సందేశాన్ని గత ఇరవై ఏళ్లుగా బండారు దత్తాత్రేయ అందిస్తున్నారని అన్నారు. ఆయన ప్రారంభించిన ఈ ఆత్మీయ సంప్రదాయాన్ని కుమార్తె బండారు విజయలక్ష్మి మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

'సర్'పై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాకేశ్‌రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్‌బాబు, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమరయ్య, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. సర్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు భాజపాపై చేస్తున్న ఆరోపణలు, నిరసనలకు దీటుగా స్పందించేందుకు కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఆధారాలు చూపడం లేదు..దేశవ్యాప్తంగా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు సర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రామచందర్‌రావు ఆరోపించారు. మైనార్టీల ఓట్లను తొలగిస్తున్నారంటూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు సమర్పించాలని సూచించారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించవద్దని హితవు పలికారు. ఓట్ల తొలగింపు ప్రక్రియను భాజపా కార్యకర్తలు నిర్వహిస్తున్నారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఓట్ల తొలగింపు కార్యకర్తల చేతుల్లో ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోనూ భాజపా కార్యకర్తలపై తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు.

ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలు వివరించాలి

సర్‌పై జరుగుతున్న ప్రచారాన్ని కేవలం మీడియా ద్వారా తిప్పికొట్టడం సరిపోదని, నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలను వివరించాలని రామచందర్‌రావు పార్టీ శ్రేణులకు సూచించారు. మేధావులు, వివిధ వర్గాల ప్రజలను కలిసి సర్‌కు సంబంధించిన వాస్తవాలను వివరించాలని అన్నారు. దేశ ఐక్యతను కాపాడేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ దిల్లీలో సర్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆందోళనలకు కౌంటర్‌గా హైదరాబాద్‌లో నవంబరు 1న మహా పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణలో భాజపా బలంగా ఉందనే విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటాలని అన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి.. తప్పుడు ప్రచారాన్ని తరిమికొట్టండి' అనే నినాదంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రజా వీరుడు పండుగ సాయన్న

కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా కలం): నిజాం నిరంకుశత్వానికి,భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి, పెట్టు బడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి, అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏ ఓ కిషన్, సిబ్బంది , బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ





జగిత్యాల్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా కలం)

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఎస్పి వెంట ఎస్.ఐ రవి కిరణ్ సిబ్బంది ఉన్నారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



గొల్లపల్లి అక్టోబర్ 22 ప్రజాకలం ప్రతినిధి : గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సబ్బనేవేని మానస అలియాస్ కేతనవేని గాయత్రి (28) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలికి కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన తిరుపతితో వివాహం జరుగగా వివాహం అనంతరం భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. దసరా పండుగకు స్వగ్రామమైన వెనుగుమట్లకు వచ్చి పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే మృతురాలికి గత మూడు సంవత్సరాల క్రితం నుండి మానసిక ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో హైదరాబాద్, ముంబై,తదితర హాస్పిటల్లో వైద్య చికిత్స చేయించారు. మానసిక ఆరోగ్య పరిస్థితి బాగా లేని మృతురాలు గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా మృతురాలి తండ్రి సబ్బనేవేని లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర (టి.హెచ్.డబల్యు.యు)


మహాసభలను విజయవంతం చేయాలి

- హమాలీ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగు



బెల్లంపల్లి, అక్టోబర్ 22, (ప్రజాకలం) ప్రతినిధి..బెల్లంపల్లి పట్టణంలోని హమాలీ సంఘం కార్యాలయంలో గురువారం హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్(టి. హెచ్. డబల్యు.యు) రాష్ట్ర దశాబ్ది మహాసభలను విజయవంతం చేయడంపై చర్చించారు.హమాలీ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, సంఘం బలోపేతం తదితర అంశాలపై నాయకులు చర్చించారు.ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగు మాట్లాడుతూ, హమాలీ కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని, రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర దశాబ్ది మహాసభలు ఈ నెల 25న పెద్దపల్లిలోని శ్వేతనగర్ మార్కెట్ యార్డులో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హమాలీ సంఘం అధ్యక్షుడు గెల్లి రాజలింగుతో పాటు సమ్మయ్య, నాగరాజు, శంకర్, రాజ్‌కుమార్, హమాలీ సంఘం నాయకులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించిన అనూన్యను సత్కరించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సార్ రావు



బెల్లంపల్లి, అక్టోబర్ 22, (ప్రజాకలం) ప్రతినిధి..బెల్లంపల్లి నియోజకవర్గం, చంద్రవెల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నర్సయ్య కుమార్తె కొండపల్లి అనున్య ఎంబిబిఎస్ లో ఉచిత సీటు సాధించింది.ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనున్యను అభినందించి, రూపాయలు పది వేల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ అనూన్య ఉచిత ఎంబీబీఎస్ సీట్ సాధించడం మంచిర్యాల జిల్లాకే గర్వకారణం అని అనున్య భవిష్యత్తులో గొప్ప వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదర్శ్ వర్ధన్ రాజు,ఎనగందుల వెంకటేష్, మణి వర్మ పాల్గొని అనున్యకు అభినందనలు తెలిపారు.

మెట్ పల్లి వ్యాన్ ఓనర్స్ ఎన్నికలు ఏకగ్రీవం

అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.డి. హుస్సేన్



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 22 ప్రజకలం): – పట్టణంలోని వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.డి. హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా జి.దయానంద్, కోశాధికారిగా సిహెచ్. రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎం.డి. హుస్సేన్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బాధ్యులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యాన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా చుంచు సురేష్



పెద్దపల్లి,అక్టోబర్ 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణ వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చుంచు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం స్థానికంగా నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేసి ఆయనకు మరోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.గతంలో ఆయన సంఘానికి అందించిన నిస్వార్థ సేవలను,వ్యాన్ యజమానులు,డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను కొనియాడిన సభ్యులు,ఆయన సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఇదే సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా అలవపాటి అజయ్ కుమార్,ఉపాధ్యక్షుడిగా బండి రాజబాబు, కార్యదర్శిగా గంట అరుణ్ కుమార్, కోశాధికారిగా జీజుల చంద్రశేఖర్,ముఖ్య సలహాదారులుగా బూత్కూరి తిరుపతి, ఎండి జహీర్,మూర్తి, మేరదుద్దీన్,సదయ్య, ఇర్ఫాన్,చంద్రబాబు,శ్రీనివాస్,బండి రఘు,రమేష్,ఎగ్ బాల్ తదితరులను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చుంచు సురేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసముంచి తిరిగి అధ్యక్ష పగ్గాలు అందించిన అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.వ్యాన్ కార్మికుల, యజమానుల హక్కుల పరిరక్షణకు,వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడతానని,అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సంఘ ప్రతినిధులు,మిత్రులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా పోరాట యోధుడు కొమురం భీమ్ జయంతి వేడుకలు



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాకలం):- ఆదివాసీల హక్కుల సాధన కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర యోధుడు కొమురం భీమ్ 125వ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కొమురం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల విముక్తి కోసం చిన్న వయసులోనే నిజాం పోలీసులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఆయన సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అడవుల్లో నివసించే ఆదివాసీల హక్కులను కాపాడేందుకు 'జల్, జంగల్, జమీన్' నినాదంతో భీమ్ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఆదివాసీల స్వయంపాలన ఉద్యమానికి ఆయన మార్గదర్శకుడని, తెలంగాణ ఉద్యమానికి కూడా స్ఫూర్తినిచ్చిన మహనీయుడని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు పలువురు మేధావులు, రచయితలు కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని తమ రచనల ద్వారా చాటిచెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన పేరుతో కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేయడం ఆయన పోరాట వారసత్వానికి గుర్తుగా నిలుస్తోందన్నారు. ఆదివాసీల హక్కుల కోసం ప్రాణాలర్పించిన కొమురం భీమ్ వంటి మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయవచ్చని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లెందుల రమేశ్, తరి స్వామి, బర్ల గంగారం, రాజు, మొండయ్య, డాక్టర్ సెమి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్వత్ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ



తానూర్, అక్టోబర్ 22 (ప్రజా కలం): తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై భైంసా డీఎల్పీఓ బట్టేకర్ లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు, చేయని పనులకు నిధులు డ్రా చేసి సర్పంచ్ తన భార్య ఖాతాలో జమ చేశారని గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు, కలెక్టర్ ఆదేశాలతో 2023లో రూ.1,17,000 నిధులతో చేపట్టినట్లు పేర్కొన్న సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనుల బిల్లులు, రికార్డులను పరిశీలించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఎస్.సీ.సీ.ఎల్ కొత్తగూడెం జనరల్ మేనేజర్‌ని సత్కరించిన గోలేటి సివిల్ సూపర్వైజర్స్, కాంట్రాక్టర్స్



బెల్లంపల్లి, అక్టోబర్ 22,(ప్రజాకలం) ప్రతినిధి...
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం జనరల్ మేనేజర్ (సివిల్) ఆర్ సతీష్ బాబు బాధితుల స్వీకరించి తొలిసారిగా గోలేటి బెల్లంపల్లి ఏరియాకి విచ్చేసిన సందర్భంగా ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్, సూపర్వైజర్స్ ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ ఎస్. ఈ శ్రీధర్,ఏ.ఈ క్రాంతి, సివిల్ సూపర్వైజర్స్, సివిల్ కాంట్రాక్టర్స్ ముక్కు గోపి, కృష్ణారెడ్డి, శివారెడ్డి, మొడెం నర్సా గౌడ్, అల్లాడి రాజేష్, తాడేటి తిరుపతి,రామగౌనీ మహిధర్ గౌడ్, ముత్యాల పైడిధర్, పరకాల సాగర్ గౌడ్, కామేని శ్రీనివాస్, మొండయ్య, వాసు దుర్గారావు, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

తానూర్ సొసైటీలో కుటుంబాలకు రూ. 6 లక్షల ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ



తానూర్, అక్టోబర్ 22(ప్రజా కలం): మండల కేంద్రమైన తానూర్ హంగీర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) లో పంట రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు సొసైటీ ద్వారా ఇన్సూరెన్స్ చేయించారు, ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు గురువారం సొసైటీ కార్యాలయంలో చైర్మన్ నారాయణరావు పటేల్ చేతుల మీదుగా బీమా చెక్కులను అందజేశారు,?వడ్డాం గ్రామానికి చెందిన డిప్టే శీలాబాయి మృతి చెందగా ఆమె నామినీ, భర్త లక్ష్మణ్‌కు రూ. 2 లక్షల చెక్కును, అదే గ్రామానికి చెందిన డాంగే గంగాధర్ మృతి చెందగా ఆయన భార్య డాంగే సాగర్‌బాయికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. అలాగే బెంబర గ్రామానికి చెందిన సాయినాథ్ మృతి చెందగా ఆయన నామినీ దేవ్‌బాయికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సాయరెడ్డి, డైరెక్టర్ గోవింద్‌రావు పటేల్, నాయకులు లస్మన్న, లబ్ధిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పండుగ సాయన్న జయంతి వేడుకలు

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 22: కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాటి నిజాం పాలనలో భూస్వాములు, దొరలు, దేశ్‌ముఖ్‌ల అరాచకాలను ఎదిరించి పోరాడిన వీరుడు పండుగ సాయన్న అని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమసమాజ నిర్మాణానికి ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, సామాజిక స్పృహ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, అక్టోబర్ 23, 2026

బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ంఎ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ంఎ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ంఎ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ంఎ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ంఎ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ంఎ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ంఎతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది.వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.

బహుజన వీరుడు పండుగ సాయన్న

మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి - పాలమూరు యూనివర్సిటీలో అధ్యయన కేంద్రం..
మన్యంకొండలో భారీ విగ్రహం, స్మృతి వనం
రవీంద్రభారతిలో ఘనంగా 174వ జయంత్యుత్సవాలు
ప్రకటించిన ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 22:

బహుజన వీరుడు పండుగ సాయన్న సేవా, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన పండుగ సాయన్న 174వ జయంత్యుత్సవాల్లో రాష్ట్ర యువజన క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి లి వాకిటి శ్రీహరి తో కలిసి ప్రభుత్వ విప్ , శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ పాలమూరు వీరుడు, బహుజన నాయకుడు పండుగ సాయన్న చరిత్రను వర్తమాన, భవిష్యత్ తరాలకు సజీవంగా అందించేందుకు పాలమూరు విశ్వవిద్యాలయంలో 'పండుగ సాయన్న అధ్యయన కేంద్రం' ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి వెల్లడించారు. అంతేకాకుండా, పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ క్షేత్రంలో పండుగ సాయన్న భారీ విగ్రహంతో పాటు ఒక సుందర స్మృతి వనాన్ని కూడా నిర్మించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లిపండుగ సాయన్న త్యాగపూరిత గాథ ఇప్పటివరకు పాలమూరు ప్రాంత జానపద పాటలు, బుర్రకథలు, నాటకాలకే పరిమితమైందని, దురదృష్టవశాత్తూ చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాలకు ఈ చరిత్ర అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిట్ట రవీందర్ సూచనల మేరకు పాలమూరు యూనివర్సిటీలో అధ్యయన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయమై మంత్రి వాకిటి శ్రీహరి తో , మరియు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌లతో చర్చిస్తామని పేర్కొన్నారు. వర్సిటీపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తరఫున నిధులు సమకూర్చి, పీహెచ్‌డీ స్కాలర్ల ద్వారా సాయన్న జీవితంపై సమగ్ర పరిశోధనలు జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. అలాగే మన్యంకొండలో ఏర్పాటు చేయతలపెట్టిన విగ్రహం, స్మృతి వనానికి సంబంధించి అధికారులతో మాట్లాడి సాంకేతిక, పరిపాలనాపరమైన అడ్డంకులను వెంటనే తొలగిస్తామన్నారు. అతి త్వరలోనే మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సుమారు నాలుగు నెలల పాటు తీవ్రంగా శ్రమించి సాయన్న జీవిత విశేషాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించిన కళాకారులను, దర్శకులను, పాత్రధారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎటపాక జడ్పీటీసీ అభ్యర్థిగా పాయం దేవి నామినేషన్

కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి.. నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మువ్వా శ్రీనివాస్, వల్లభనేని చందు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, అక్టోబర్ 22:

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని ఎటపాక మండల జడ్పీటీసీ స్థానానికి జనసేన, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలపరిచిన తెలుగుదేశం పార్టీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పాయం దేవి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రంపచోడవరం జిల్లా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ఆమెకు మద్దతుగా నిలిచి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిగా పాయం దేవి

ఎటపాక మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పీటీసీ స్థానానికి కూటమి తరఫున పాయం దేవిని ఉమ్మడి అభ్యర్థిగా నిలబెట్టారు. ఈ క్రమంలో ఆమె గురువారం రంపచోడవరం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని జిల్లా పరిషత్ సీఈఓకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని ఆమెకు తమ మద్దతును తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల స్థాయిలో అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ల దాఖలు ప్రక్రియతో రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఎటపాక జడ్పీటీసీ స్థానానికి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పాయం దేవి నామినేషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమన్న కూటమి నాయకులు

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామాల అభివృద్ధికి, ప్రజల అవసరాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడానికి కీలకమైనవని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసే ప్రజాప్రతినిధుల అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పాయం దేవికి ప్రజలు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఎటపాక మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు తదితరులు పాల్గొన్నారు. ఎటపాక మండల జడ్పీటీసీ స్థానానికి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పాయం దేవి నామినేషన్ దాఖలు చేయడంతో స్థానిక ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

- మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పిలుపు



ప్రజాకలం ప్రతినిధి, ఎటపాక, అక్టోబర్ 22:

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎటపాక మండలం విస్సాపురం ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున కూటమి అభ్యర్థిగా పెనుబల్లి సాయిబాబు పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు నాయకులు, కార్యకర్తలు పూర్తి మద్దతు అందించాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెనుబల్లి సాయిబాబు ఎన్నికల బరిలో నిలిచారని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. విస్సాపురం పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేయాలని తెలిపారు. విస్సాపురం గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పెనుబల్లి సాయిబాబుకు మద్దతు అందించాలని దొంతు మంగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



జగిత్యాల్ ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా కలం)

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి అణగారిన ప్రజల కన్నీళ్లు తుడుస్తూ, ఆకలితో అలమటించే పేదలకు అండగా నిలిచి, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రజావీరుడని, అధికారం, ఆధిపత్యం కొందరి చేతుల్లోనే ఉన్న కాలంలో, అన్యాయాన్ని ప్రశ్నించి, పేదల పక్షాన నిలబడటమే నిజమైన ధైర్యమని తన పోరాటాల ద్వారా చాటిచెప్పిన సాయన్న జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం, ఆకలిలేని సమాజం కోసం సాగిన పోరాటానికి ప్రతీక పండుగ సాయన్న అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఆర్.ఐ. వేణు, సైదులు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధే నా బాధ్యత

- ఎటపాక ఎంపీటీసీ కూటమి అభ్యర్థి బాచినేని శ్రీకాంత్



ప్రజాకలం ప్రతినిధి, ఎటపాక, అక్టోబర్ 23

గ్రామ పంచాయతీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ఎటపాక పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎటపాక ఎంపీటీసీ కూటమి అభ్యర్థి బాచినేని శ్రీకాంత్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, రంపచోడవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి తరహాలోనే ఎటపాక పంచాయతీ పరిధిలోని గ్రామాలను కూడా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని శ్రీకాంత్ స్పష్టం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అలాగే అర్హులైన పేదలకు విద్య, వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎటపాక పంచాయతీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, ఎంపీటీసీగా తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని బాచినేని శ్రీకాంత్ ప్రజలను కోరారు.

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

- పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్



నిర్మల్ అక్టోబర్ 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం బహుజన సంక్షేమ పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. ముందుగా అధికారులు, ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బహుజనుల అణిచివేతపై ఆనాటి కాలంలో దొరలు, భూస్వాములు, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న గొప్ప పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తొలిసారిగా పండుగ సాయన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేషాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లలో, ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని కొనియాడారు. తెలంగాణ రాబిన్ హుడ్ గా సుపరిచితుడైన సాయన్న ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశముఖ్‌లు, అధికారులు, సంపన్నుల ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టాడని తెలిపారు.నాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని వివరించారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జయంతి వేడుకలలో బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, కార్మిక శాఖ అధికారి రాజలింగం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన దుర్గామాత నిమజ్జనోత్సవాలు

క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

ముధోల్‌లోనూ నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, భద్రతా చర్యలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



నిర్మల్ అక్టోబర్ 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

భైంసా పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,స్వయంగా భైంసాలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షించారు. భైంసా పట్టణాన్ని నాలుగు సెక్టార్లుగా విభజించి పంజేసా మసీదు, పురాణ బజార్, బ్రాహ్మణ గల్లి, బట్టి గల్లి, కిసాన్ గల్లి, పిపిరి కాలనీ, కుబేర రద్దా, పంజేసా చౌక్ తదితర ప్రాంతాల్లో పోలీసులను నియమించారు. ట్రాఫిక్ నియంత్రణ, పుషింగ్ పార్టీలు, రూఫ్‌టాప్ బందోబస్తు, బైక్ పెట్రోలింగ్, స్టాటిక్ బందోబస్తు వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భైంసాతో పాటు ముధోల్ పట్టణంలోనూ జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా చర్యలను పర్యవేక్షించారు. రెండు పట్టణాల్లోనూ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. బందోబస్తులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భక్తులు, మండపాల నిర్వాహకులు, ప్రజలకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమాల్లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బొంకట్వార్ లాలాజి అకాల మరణం



తానూర్, అక్టోబర్ 22(ప్రజా కలం) : మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన అటవీ శాఖ బీట్ ఆఫీసర్ బొంకట్వార్ లాలాజి బుధవారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు,ఆయన ఆకస్మిక మృతితో కోలూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి, లాలాజి మరణవార్త తెలుసుకున్న అటవీ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు,అనంతరం గురువారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామమైన కోలూర్ లో అంత్యక్రియలు అశ్రునయనాల నడుమ పూర్తయ్యాయి.

కనకం మైసయ్య కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ



పాలేరు అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం కేంద్రంలోని గురువారం కనకం మైసయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని ఈరోజు వారి స్వగ్రహం నందు మైసయ్య చిత్రపటాన్ని పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, గ్రామస్తులు అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కుసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన కార్యక్రమం

పాలేరు అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల మార్పిడి ప్రాధాన్యత, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. యాసంగి పంట కాలంలో వరి, మొక్కజొన్న పంటల సాగును తగ్గించి, తక్కువ కాలపరిమితి కలిగిన పప్పుధాన్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. తద్వారా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి అరుణ , వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.



పేదల మనిషి మన "పండుగ సాయన్న"

పండుగ సాయన్నకు కాంగ్రెస్ ప్రభుత్వమే సముచిత గౌరవం కల్పిస్తోంది

ముదిరాజ్‌ల రాజకీయ, సామాజిక ఆత్మగౌరవానికి పెద్దపీట.. బీసీ-ఏలోకి మార్పునకు సిద్ధం

తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు



మహబూబ్ నగర్

ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 22:

మహనీయుల చరిత్రను గౌరవించడం, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం, సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని వేపుడు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ముదిరాజ్ మరియు మత్స్య సహకార సంఘం డైరెక్టర్ గండిటి నరసింహులు గ్రామ సర్పంచ్ చెన్నయ్య. ఉప సర్పంచ్ సీలవత్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి యాదయ్య యువజన నాయకుడు సిర్ప రవి. మాల రఘుకుమార్. గ్రామ పెద్దలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పండుగ సాయన్న ఆశయాలకు అనుగుణంగా ముదిరాజ్‌ల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.

పండుగ సాయన్న వంటి మహనీయుల చరిత్రను గుర్తించి, వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం ద్వారా సమాజానికి వారి సేవలను పరిచయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహిస్తూ ఆయనకు తగిన గుర్తింపు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.. అన్ని వర్గాలకు న్యాయమైన వాటా, సమాన అవకాశాలు కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చే అంశంపై తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం ఉన్నాయని వారు పేర్కొన్నారు. ముదిరాజ్‌లకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో పాటు, బీసీ-ఏలో ఇప్పటికే ఉన్న మత్స్యకారులకు ఎలాంటి నష్టం, ఇబ్బంది కలగకుండా పరిష్కారం చూపాల్సిన బాధ్యత కూడా మాపై ఉందన్నారు. ఒక వర్గానికి న్యాయం చేస్తూ మరో వర్గానికి అన్యాయం జరగకుండా, అందరి ప్రయోజనాలను పరిరక్షించే విధంగా తగిన అవకాశాలు కల్పించాలని తెలిపారు.పండుగ సాయన్న పేరు కేవలం ఒక వ్యక్తి పేరు మాత్రమే కాదని, అది పోరాట స్ఫూర్తికి, ఆత్మగౌరవానికి, సామాజిక చైతన్యానికి ప్రతీక వారు అభిప్రాయపడ్డారు. చరిత్రలో సముచిత స్థానం దక్కాల్సిన మహనీయుల పేర్లను విద్యాసంస్థలు, ప్రాంతాలకు పెట్టడం ద్వారా వారి త్యాగాలు, పోరాటాలను భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు.

ఈ నేపథ్యంలో పాలమూరు యూనివర్సిటీకి పండుగ సాయన్న పేరు పెట్టాలని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు కూడా ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. పండుగ సాయన్నకు తగిన గౌరవం కల్పించడం ద్వారా ముదిరాజ్‌ల సామాజిక ఆత్మగౌరవానికి మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.భారత స్వాతంత్ర సంగ్రామంలో తెలంగాణ ప్రాంతంలో బ్రిటిష్ పాలకుల మద్దతుతో పాలిస్తున్న నిజాం రాజులను, వారి పాలనను అలాగే దేశముఖ్ లు, భూస్వాముల దోపిడీలను ఎదిరించి తెగించి పోరాటం చేసిన పండగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటికి ఆదర్శం. నిజాం పాలనలో ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజల స్థితిగతులను చూసి చలించిన పండగ సాయన్న దేశముక్, భూస్వాముల ఆస్తులను కొల్లగొట్టి పేదలకు పట్టెడన్నం పెట్టిన పండుగ సాయన్న జయంతి వేడుకలు నేడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం. జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రంలో ఉన్న సుమారు 65 లక్షల ముదిరాజ్ కులస్తులు ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవారు పండగ సాయన్న...

పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వాడు. నిజం పాలకుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినందుకు కేవలం 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు. దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడయ్యడు. ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న పోరాటం చేసి పేద ప్రజల మనసులు గెలుచుకున్నాడు. కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు.. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. సాయన్నకు అసాధారణమైన శారీరక బలం ఉండేది.. పండుగ సాయన్న ధైర్యసాహసాలను ప్రఖ్యాత జానపద కళాకారుడు దర్శనం మొగులయ్య తన 12 మెట్ల కిన్నెర మీద వీరగాథగా ఆలపించారని చరిత్ర చెబుతుంది. కులాలకు అతీతంగా పేదల పక్షాన నిలబడటం వల్ల ఆయన నేటికీ తెలంగాణ సమాజంలో సామాజిక న్యాయానికి ఒక ప్రతీకగా స్మరించుకోవడం మన బాధ్యత..! ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండారి కృష్ణయ్య మాల ఆనందు దంతరపల్లి ఆంజనేయ జంగం శ్రీను. ఎన్నం శంకర్. కావలి గోపాల్ భూపతిరెడ్డి ప్రభుత్వ అధికారులు మండల రెవెన్యూ అధికారులు గ్రామ జిపిఓ. యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలి

ఆరు నెలల్లో స్వల్పకాలిక లక్ష్యాలు 100 శాతం పూర్తి చేయాలి

అన్ని శాఖల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం, అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్)

జిల్లా అభివృద్ధి కోసం అన్ని శాఖలు స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రణాళికలను వివరించగా, వాటిని పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖ స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఆరు నెలల్లోగా వంద శాతం సాధించేలా, మధ్యకాలిక లక్ష్యాలను ఆరు నుంచి పన్నెండు నెలల్లో, దీర్ఘకాలిక లక్ష్యాలను పన్నెండు నుంచి ఇరవై నాలుగు నెలల్లో సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనలో పురోగతిని సమీక్షించాలని, నిర్దేశిత నమూనాలో పూర్తి వివరాలతో ప్రణాళికలను సవరించి తిరిగి సమర్పించాలని ఆదేశించారు. అత్యంత ముఖ్యమైన పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల ప్రణాళికలకు ప్రాథమిక కార్యాచరణ నమూనా సిద్ధమైన తర్వాత ప్రతి రంగానికి అవసరమైన కన్సల్టెన్సీ సేవలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

వైద్య సేవలు మెరుగుపడాలి:జిల్లాలో శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు తగ్గించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణుల నమోదు వంద శాతం పూర్తి చేయడంతో పాటు ప్రసవాల వివరాలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, టీకాల కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

వైద్య సేవల మెరుగుదలకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న విధానాలను క్షేత్రస్థాయిలో ఎలా పర్యవేక్షిస్తున్నారో నిర్దేశిత నమూనాలో వివరాలు సమర్పించాలని తెలిపారు. సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు.పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పిల్లల్లో పోషకాహార లోపానికి గల కారణాలను గుర్తించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ప్రతి అంశంపై లక్ష్యాలు, అమలు విధానం, పర్యవేక్షణ వివరాలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి:

ప్రతి పాఠశాల ప్రస్తుత రేటింగ్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. పాఠశాలల వారీగా సాధించాల్సిన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు పెంచాలి:

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరిశ్రమలు, మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల డిమాండ్‌కు అనుగుణంగా శిక్షణ కోర్సులు రూపొందించాలని సూచించారు.నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో ఎక్కువ మంది యువత పాల్గొనేలా చర్యలు తీసుకో వాలని, శిక్షణ పొందుతున్న యువత వివరాలు, శిక్షణ పురోగతి, సాధించిన ఫలితాలపై ప్రత్యేక రికార్డు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి పరిస్థితిపై వారంలో నివేదిక ఇవ్వాలి:

జిల్లాలోని అన్ని వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి సదుపాయాల పరిస్థితిని వచ్చే వారం రోజుల్లోగా సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరిశ్రమలు, మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి: జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, ఉత్పత్తులు, పారిశ్రామిక అవకాశాలను పరిగణనలోకి తీసుకొని పరిశ్రమల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద, మెగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను గుర్తించడంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిధిలో వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.జిల్లాలో మిర్చి ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ, దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిర్చి ప్రాసెసింగ్‌తో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతి పాదిత ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తుంది, ఎంత ఆర్థిక విలువ సృష్టించ వచ్చు అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సమర్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు పెంచాలి:

ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరు సహా సంబంధిత పరిపాలనా ప్రక్రియలను ఆన్‌లైన్‌లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల పనితీరు, లక్ష్యాల సాధన, సేవల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డ్యాష్‌బోర్డు అభివృద్ధి చేయాలని తెలిపారు. దీనికి అవసరమైన సమాచారాన్ని ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల నుంచి వివరాల సేకరణకు తగిన విధానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి:

పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరు మెరుగుపరచడంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫుట్‌పాత్‌లు, పారిశుధ్య సదుపాయాలను మెరుగు పరచాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర పట్టణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్)ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న 48వ జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్-2026 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు భీమనాదుల అశోక్ రెడ్డి, సెక్రటరీ వరికూటి మోహన్, కోశాధికారి కోపిల తంబి, చీఫ్ ప్యాట్ర న్ వేముల ఆది, నాయకులు లింగాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, నాయకులు యువ గోపి, సంఘం ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాలి: జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ అక్టోబర్ 22 (ప్రజా కలం): ధైర్యసాహసాలకు, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండుగ సాయన్న ఆశయాలు, ధైర్యసాహసాలు, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతాభావాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ధైర్యం, ఆత్మవిశ్వాసం, సేవాభావాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే కీలకం.. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్య ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ పిల్లల విద్యకు ప్రాధాన్యతనివ్వాలని, విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విద్యతో సమాజంలో సమానత్వం, చైతన్యం పెంపొందుతాయని చెప్పారు. సమాజంలో కులమతాలకు అతీతంగా ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించుకోవాలని, మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) పాండు, బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల వార్తా కవరేజీలో తనదైన ముద్ర

తల్లాడలో ప్రజాకలం 'రోబో'కు ఘన సన్మానం

వృత్తి పట్ల అంకితభావం, సమాజం పట్ల బాధ్యత - వార్తా రంగంలో విశేష గుర్తింపుకు అభినందనలు



తల్లాడ అక్టోబర్22 ప్రజా కలం న్యూస్

వార్తా సేకరణే కాదు, ప్రజల సంబరాలకు అక్షరరూపం ఇచ్చే బాధ్యతను భుజాన వేసుకున్న జర్నలిస్ట్ షేక్ మెహరాజ్ (రోబో) సేవలు అభినందనీయం వృత్తి పట్ల అంకితభావం, సమాజం పట్ల సామాజిక స్పృహ, వార్తా రంగం పట్ల నిబద్ధతతో తల్లాడ పట్టణంలో నిర్వహించిన పలుచోట్ల బతుకమ్మ వేడుకలను సమర్థవంతంగా కవర్ చేసి,తన ప్రతిభా పాటవాలతో పలు వార్తాపత్రికల్లో ప్రచురింపజేసి ప్రజల మన్ననలు పొందిన ప్రజాకలం ఖమ్మం జిల్లా బ్యూరో షేక్ మెహరాజ్ (రోబో)ను శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. తల్లాడ పట్టణంలో వివిధ బతుకమ్మ ఆర్గనైజింగ్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ప్రత్యక్షంగా కవర్ చేస్తూ,మహిళల ఉత్సాహం,యువత సందడి, సంప్రదాయాల వైభవం, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల గొప్పతనాన్ని తన వార్తల ద్వారా ప్రజలకు చేరవేయడంలో షేక్ మెహరాజ్ (రోబో) ప్రత్యేక చొరవ చూపారు.ప్రతి కార్యక్రమాన్ని వార్తాపత్రికల్లో ప్రచురింపజేస్తూ, పండుగ సంబరాలకు విస్తృత ప్రచారం కల్పించి నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. వార్తను వార్తగా అందించడమే కాకుండా ప్రజల పండుగలకు గుర్తింపు తీసుకురావడం, నిర్వాహకుల కృషిని వెలుగులోకి తేవడం, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రజలకు చేరవేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.ఈ క్రమంలో ఆయన చూపిన అంకితభావాన్ని గుర్తించిన శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం విశేషం.

రోబో సేవలకు బతుకమ్మ కమిటీల ప్రశంసల జల్లు... ఈ సందర్భంగా వివిధ బతుకమ్మ ఆర్గనైజింగ్ కమిటీల చైర్మన్లు, సభ్యులు షేక్ మెహరాజ్ (రోబో)ను ప్రత్యేకంగా అభినందించారు. పండుగ వేడుకలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని,ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక కార్యక్రమాలకు అక్షరరూపం ఇచ్చి సమాజానికి చేరవేయడమనే విషయాన్ని ఆయన తన పనితీరుతో నిరూపించారని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా తల్లాడ పట్టణంలో గల శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరను కూడా తన శరవాణిలో నిక్షిప్తం చేసి విశ్లేశాత్మక విశేష వార్త సేకరణతో జిల్లా వ్యాప్తంగా పలువురు అధికారుల, ప్రజాప్రతినిధుల, ప్రజల మన్ననలు పొందారు. అంకితభావానికి దక్కిన గౌరవం. జర్నలిజానికి లభించిన గుర్తింపు. ప్రస్తుత సమాజంలో వార్తా రంగం ప్రజలకు, ప్రజా కార్యక్రమాలకు మధ్య వారధిగా నిలుస్తోంది.అలాంటి కీలక బాధ్యతను గుర్తించి,ప్రతి కార్యక్రమాన్నీ ప్రజలకు చేరువ చేయాలనే తపనతో పనిచేసే జర్నలిస్టులను గౌరవించడం అభినందనీయ వరిణామం. షేక్ మెహరాజ్ (రోబో)కు లభించిన ఈ సన్మానం ఆయన వ్యక్తిగత ప్రతిభకు దక్కిన గుర్తింపే కాకుండా,వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే జర్నలిస్టులందరికీ ప్రోత్సాహాన్నిచ్చే గౌరవంగా నిలుస్తుంది. ప్రజల పండుగలకు ప్రచారం సమాజానికి సందేశం వృత్తికి గౌరవం ఇదే జర్నలిజం స్ఫూర్తి. తల్లాడలో బతుకమ్మ వేడుకల సందర్భంగా షేక్ మెహరాజ్ (రోబో) అందుకున్న ఈ సన్మానం,ప్రజా కార్యక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది.

జనగణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలి
- కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్, అక్టోబర్ 22 (ప్రజా కలం): జనగణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, భారత ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జనగణన రెండో దశ నిర్వహణకు సంబంధించి అధికారులకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణనలో సమాచార సేకరణ, వివరాల నమోదు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ జనగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జనగణన నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, సమాచార సేకరణ పద్ధతులు, వివరాల నమోదు తదితర అంశాలపై హైదరాబాద్‌కు చెందిన శిక్షకులు శివరామకృష్ణ, రిషిత్ రెడ్డి అధికారులకు శిక్షణ ఇచ్చారు. జనగణన సమయంలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సుజాత, డీఈఓ రమేష్ కుమార్, ఆర్డీవోలు అర్చన, జనార్దన్ రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక అభ్యున్నతి సాధ్యం

స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు బండమీద కృష్ణ
ఎస్.ఆర్. శంకరన్ ఆశయం.. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ కృషి గురుకులాల ఘనతకు నిదర్శనం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 22 (ప్రజా కలం): విద్య ద్వారానే సామాజిక అసమానతలను అధిగమించి, సమాజంలో సమాన అవకాశాలను సాధించవచ్చని స్వేరోస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బండమీద కృష్ణ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో స్వేరోస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు విక్టరీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, సామాజిక సమానత్వం ఆవశ్యకతను వివరించారు.

అణగారిన వర్గాలకు విద్య అందించడమే లక్ష్యం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిన ఎస్.ఆర్. శంకరన్ సేవలు చిరస్మరణీయమని బండమీద కృష్ణ కొనియాడారు. విద్యకు దూరంగా ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

ప్రవీణ్‌కుమార్ కృషితో గురుకులాలకు ప్రత్యేక గుర్తింపు

తెలంగాణ గురుకుల విద్యా వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ కృషి విశేషమని బండమీద కృష్ణ అన్నారు. ఐపీఎస్ అధికారిగా ఉన్నత స్థాయిలో పనిచేసిన ఆయన గురుకులాల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పిన్న వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ వంటి ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో గురుకుల విద్యా వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, తమ ప్రతిభతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.



అక్షరం.. ఆర్థికం.. ఆరోగ్యం.. ఆత్మగౌరవం

అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం, ఆత్మగౌరవం అనే నాలుగు ప్రధాన లక్ష్యాలతో స్వేరోస్ సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తోందని తెలిపారు. స్వేరోస్ విక్టరీ డే విద్య, సమానత్వం, సామాజిక చైతన్యం ప్రాధాన్యతను గుర్తుచేసే రోజని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య విలువను గుర్తించి, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింటూ, ఉపాధ్యక్షులు పరమేశ్వర్, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - వెట్టి చాకిరి నిర్మూలనపై వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- ఖమ్మం కలెక్టరేట్ నందు అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన కల్పించే ప్రచార రథం జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్)

సమాజంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వెట్టి చాకిరి అనేది మానవ హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే అమానవీయ విధానమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బలవంతంగా పనులు చేయించడం, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా పనిచేయించుకోవడం వంటి అన్యాయాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.వెట్టి చాకిరి నిర్మూలనకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికరంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, సమాజంలో వెట్టి చాకిరికి తావులేకుండా, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎం. కోటేశ్వరులు, జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ పి. కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారి ఓ. రమేష్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భాస్కర్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, ఎఐడి ఎన్జీఓ శ్రీనివాస్, గజ్వేల్ కళాబృందానికి చెందిన వంశీ, రాధా, ప్రతాప్, వేణు, లత, సునీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు మంజూరు చేయాలి

- సర్పంచుల విధులు,అధికారాల వినియోగానికి అవకాశం కల్పించాలి
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరసన
- కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపీపీ, అన్నారుగూడెం సర్పంచ్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 22 ప్రజా కలం న్యూస్

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని,గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే సర్పంచులకు వారి విధులు, అధికారాలను వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇల్లు లేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన ఇళ్ల స్థలాలు మంజూరు చేసి,ఇందిరమ్మ ఇల్లు నిర్మించి వారికి న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొంటూ, వారికి కేటాయించిన విధులు, అధికారాలను స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల పరిపాలనలో సర్పంచులకు తగిన అధికారాలు,విధుల నిర్వహణకు అవసరమైన అవకాశాలు కల్పించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాల కల్పన,గ్రామ పంచాయతీల పరిపాలనలో సర్పంచుల అధికారాల వినియోగం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో నిరసన తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వై. శ్రీనివాస్ రెడ్డి, వై. మల్లికార్జున్ రెడ్డి

గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన ఉప్పరి మల్దన్న హైదరాబాద్‌లో అస్వస్థతకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న వై. శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు వై. మల్లికార్జున్ రెడ్డి మృతుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొంకల ఆశన్న, కొకల గోకరన్న, కాంగ్రెస్ నాయకులు బి. నారాయణ నాయుడు, మెకానిక్ గోవిందు, గోపాలకృష్ణ, వి. గోపాల్, కె. నరేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావడమే నిజమైన అభివృద్ధి

- వైరా మండలంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ. సర్టిఫికెట్లు అందజేత



ఖమ్మం అక్టోబర్ 22(ప్రజా కలం న్యూస్)

దివ్యాంగులు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. వైరా మండలం గరికపాడు గ్రామంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఎస్ఆర్‌డీఎస్, ఎనేబుల్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిర్వహించిన పది రోజుల వ్యాపార నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్‌డీఎస్ డైరెక్టర్ గడ్డం రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైరా మండలంలోని దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యాల్లో శిక్షణ అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు పది రోజుల పాటు వ్యాపార నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రుణాలు పొందేందుకు అవసరమైన దరఖాస్తులను బ్యాంకులకు సిఫారసు చేస్తామని, అర్హతలను బట్టి రుణాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. శిక్షణలో పాల్గొన్న దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లోని దివ్యాంగులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమ సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, వారు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పర్పుల్ డీఎన్ఏ సొసైటీ ఇన్‌చార్జి పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ, దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావడానికి, సొంత వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి తమ సంస్థ సహకారం అందిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో వైరా మండలంలోని మరింత మంది దివ్యాంగులు స్వయం ఉపాధి పొందేలా అవసరమైన తోడ్పాటు అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అధ్యాపకుడు షేక్ వహీద్ పాషా, ఎస్ఆర్‌డీఎస్ ప్రతినిధి ప్రతాప్, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు, శిక్షణ పొందిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి...

రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి కొరత ఏర్పడితే పంటలను చివరి వరకు కాపాడటం కష్టమవుతుందని, అందువల్ల తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి మండలంలో అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి, గ్రామాల వారీగా యాసంగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. తాగునీరు, పశువుల నీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, రాబోయే రోజుల్లో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా నీటి వనరులు, నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిని మండలాల వారీగా అంచనా వేసి ప్రణాళికలను సవరించాలని ఆదేశించారు.స్ప్రింక్లర్ల కోసం రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు వివరాలతో నివేదిక సమర్పించాలని, ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు సంబంధిత మంత్రితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన చోట నీటి సరఫరాపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఆఖేపల్లి ఆయకట్టు రైతుల ప్రస్తుత పంటలను రక్షించేందుకు ఒకసారి నీటిని విడుదల చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు.

ఉద్యాన పంటలు, కూరగాయల సాగును పెంచాలి

ఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు రైతులను ప్రోత్సహించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోతుల సమస్య ఉన్న ప్రాంతాల్లో సౌర విద్యుత్‌తో పనిచేసే ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సౌర ఫెన్సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించాలని సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని ఆదేశించారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు వీబీజీ రాంజీ పథకం ద్వారా అవసరమైన నీటి సంరక్షణ పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గ్రామాల్లో చిన్న సమస్య తలెత్తినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయి సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన అధికారులు సమన్వయంతో పనిచేసి కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. గత ఆరు నెలల్లో పొరుగు జిల్లాల్లో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగిందని, అదే విధంగా జగిత్యాల జిల్లాలోనూ సాగు పెరిగేలా లక్ష్యాలను సవరించి కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లాలో సుమారు 14 లక్షల

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

ముందస్తు కార్యాచరణ

జనాభాకు ప్రస్తుత కూరగాయల సాగు సరిపోవడం లేదని, సాగు విస్తీర్ణం పెరగడం వల్ల రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత పదేళ్ల గణాంకాల ప్రకారం నవంబర్‌లో సాధారణంగా 0.5 మీటర్ల మేర భూగర్భ జలమట్టం తగ్గుతుండగా, ఈ ఏడాది సుమారు 2.5 మీటర్ల మేర తగ్గే ప్రమాదం ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం సుమారు 5 మీటర్ల మేర తగ్గుదల నమోదైనట్లు తెలిపారు. వచ్చే వేసవిలో భూగర్భ జలాల లభ్యత మరింత కష్టతరమయ్యే అవకాశం ఉందని, 10 మీటర్లకు మించి లోతుకు పడిపోయిన ప్రాంతాలను తీవ్ర పరిస్థితిగా పరిగణించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కోడిమ్యాల మండలంలో ఇప్పటికే భూగర్భ జలమట్టం 10 మీటర్లకు మించి పడిపోయినందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మోటార్లకు క్రమం తప్పకుండా మరమ్మతులు చేయాలని, అవసరమైన విడిభాగాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని నీటి శుద్ధి కేంద్రాలు పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని సూచించారు. జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 11 శాతం లోటు నమోదైందని, గత ఏడాదితో పోలిస్తే 16 శాతం తగ్గిందని కలెక్టర్ వివరించారు. అక్టోబర్ నెల సాధారణ వర్షపాతం 63.8 మిల్లీమీటర్లు కాగా, అక్టోబర్ 22 నాటికి 20 మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదన్నారు. వెల్గటూర్ మండలంలో సాధారణం కంటే 27 శాతం అధిక వర్షపాతం నమోదవగా, 12 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. గొల్లపల్లి మండలంలో 28 శాతం, ఇబ్రహీంపట్నంలో 26 శాతం, భీమారంలో 26 శాతం, జగిత్యాలలో 21 శాతం, కోరుట్లలో 21 శాతం, మెట్‌పల్లిలో 21 శాతం, కథలాపూర్‌లో 20 శాతం వర్షపాతం లోటు నమోదైంది. మొత్తం ఏడు మండలాల్లో వర్షపాతం లోటు ఉన్నందున పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 4,20,908 ఎకరాల్లో పంటలు సాగు కాగా, అందులో వరి 3,02,860 ఎకరాల్లో సాగైంది. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నందున దిగుబడి తగ్గకుండా పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సుమారు 3,107 ఎకరాల్లో నీటి ఒత్తిడి, 40 ఎకరాల్లో పంట వాడిపోవడం, 97 ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోవడం నమోదైందని వివరించారు. నీటి ఒత్తిడికి గురైన విస్తీర్ణం మొత్తం సాగు విస్తీర్ణంలో 0.8 శాతంగా ఉందన్నారు.మధ్యస్థ కరువు పరిస్థితుల నేపథ్యంలో జగిత్యాల రూరల్‌లో 37 శాతం, జగిత్యాల మండలంలో 34 శాతం, కోడిమ్యాలలో 41 శాతం దిగుబడి తగ్గే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ధర్మపురి మండలంలో 1,352 ఎకరాలు, కోడిమ్యాలలో 1,130 ఎకరాలు, కథలాపూర్‌లో 411 ఎకరాలు, మల్లాపూర్‌లో 110 ఎకరాల్లో పంటలు నీటి ఒత్తిడికి గురయ్యాయని వివరించారు. మొక్కజొన్న కోతలు కొనసాగుతున్నాయని, పత్తిలో మొదటి విడత ఏరడం, కంది పంటలో పూత దశ కొనసాగుతున్నందున క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రైతులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు.

ఉద్యాన పంటలు, సూక్ష్మ సేద్యం పై ప్రత్యేక దృష్టి

జిల్లాలో 37,517 ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, అదనంగా 86 ఎకరాల్లో పూల సాగు ఉందని కలెక్టర్ వివరించారు. వసుపు 10,200 ఎకరాల్లో సాగవుతుండగా, కోతలు 2027 ఫిబ్రవరి–మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగులో 2,229 మంది రైతులు 5,448 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు. మల్లాపూర్‌లో 588.75 ఎకరాలు, మేడిపల్లిలో 537.10 ఎకరాలు, రాయికల్‌లో 512.65 ఎకరాలు, జగిత్యాల రూరల్‌లో 453.35 ఎకరాలు, గొల్లపల్లిలో 399.93 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోందన్నారు.జిల్లాలో కూరగాయల సాగు 632 ఎకరాల్లో ఉందని, అందులో టమాటా, బెండ, వంకాయ వంటి కూరగాయలు 431 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌కు రూ.626.73 లక్షల లక్ష్యంతో 2,657 ఎకరాలను నిర్దేశించగా, రూ.367.13 లక్షల విలువైన పనులు 840.8 ఎకరాల్లో పూర్తయ్యాయని, ఆర్థిక లక్ష్యంలో 58.6 శాతం సాధించినట్లు వివరించారు. స్ప్రింక్లర్లకు రూ.14.37 లక్షల లక్ష్యంతో 80 యూనిట్లు నిర్దేశించగా, రూ.3.26 లక్షల విలువైన 16 యూనిట్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇది 22.7 శాతంగా ఉందన్నారు.2026–27 యాసంగిలో కూరగాయల సాగును గత ఏడాది 263 ఎకరాల నుంచి 563 ఎకరాలకు, ఆయిల్‌పామ్ సాగును 152 ఎకరాల నుంచి 1,019 ఎకరాలకు పెంచాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని సుమారు 4.2 రెట్లు పెంచే లక్ష్యంతో పనిచేయాలని, నీటిని ఆదా చేసే డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

పశువులకు మేత, నీటి సదుపాయాలు

జిల్లాలో 2.49 లక్షల పశు యూనిట్లు ఉన్నాయని, 180 రోజుల అవసరాలకు 2.242 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం 3.821 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉండటంతో 1.579 లక్షల మెట్రిక్ టన్నుల మిగులు ఉందన్నారు. పశువుల నీటి తొట్లు 455 ఉండగా, 250 మాత్రమే పనిచేస్తున్నాయని, 205 తొట్లకు మరమ్మతులు అవసరమని తెలిపారు. అదనంగా 105 కొత్త నీటి తొట్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పాడైపోయిన నీటి తొట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని, పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచాలని, సబ్సిడీపై చాఫ్ కట్టర్లు అందించాలని సూచించారు. గర్భిణీ పశువులకు రోజుకు ఒక కిలో దాణా అందించడం, పశువుల బీమా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు.

నీటి నిల్వలు.. తాగునీటి సరఫరా పై అప్రమత్తత

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 36.269 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇది 45.05 శాతమని కలెక్టర్ వివరించారు. అక్టోబర్ 10 నుంచి 20 వరకు వరి పంటలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. వేసవి తాగునీటి అవసరాల కోసం సుమారు 36 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈజిల్లాలోని 1,058 చెరువుల్లో సగటున 61 శాతం నీటి నిల్వలు ఉన్నాయని, భీమారం మండలంలోని చెరువుల్లో 40 శాతం, మేడిపల్లిలో 50 శాతం, రాయికల్, జగిత్యాల, పెగడపల్లి ప్రాంతాల్లో 70 శాతం వరకు నీటి నిల్వలు ఉన్నాయని వివరించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్థూల నిల్వ సామర్థ్యం 20.17 టీఎంసీలు, నికర నిల్వ సామర్థ్యం 17.92 టీఎంసీలు కాగా, నికర నిల్వ 88.84 శాతంగా ఉన్నట్లు సమావేశంలో సమర్పించిన వివరాల్లో పేర్కొన్నారు. ఈ గణాంకాలను సంబంధిత అధికారులు మరోసారి ధ్రువీకరించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా రోజుకు 80,993 కిలోలీటర్ల నీటిని సరఫరా చేసే సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 59,831 కిలోలీటర్లు సరఫరా అవుతోందని, ఇది 73.9 శాతమని తెలిపారు. జిల్లాలో 385 గ్రామపంచాయతీలు, 501 ఆవాసాలు, 899 ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు ఉన్నాయని వివరించారు. ఎండపల్లిలో 100 శాతం, వెల్గటూర్‌లో 99.3 శాతం నీటి నరఫరా జరుగుతోందన్నారు. ఐదు పట్టణ స్థానిక సంస్థల్లో రోజుకు 44,239 కిలోలీటర్ల నీటి సరఫరా సామర్థ్యానికి గాను 40,239 కిలోలీటర్లు సరఫరా అవుతోందని, ఇది 90.96 శాతమని తెలిపారు. జగిత్యాల పట్టణానికి రోజుకు 18,600 కిలోలీటర్ల అవసరం ఉండగా, 14,600 కిలోలీటర్లు మాత్రమే సరఫరా అవుతోందని, ఇది 78.5 శాతమని వివరించారు. మెట్‌పల్లిలో 39.9 శాతం, కథలాపూర్‌లో 56.6 శాతం, బుగ్గారంలో 59.7 శాతం బల్క్ నీటి సరఫరా జరుగుతున్నందున ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.తాగునీటి నిల్వల వివరాల ప్రకారం ఎస్ఆర్ఎస్పీలో 36.269 టీఎంసీల నీరు, 328.11 మీటర్ల నీటి మట్టం ఉండగా, తాగునీటి అవసరాలకు 921 రోజుల వరకు సరిపడే నిల్వలు ఉన్నట్లు అంచనా వేశారు. నందిమేడారంలో 0.271 టీఎంసీలు 342 రోజులకు, బొల్లిచెరువులో 0.274 టీఎంసీలు 978 రోజులకు, మిడ్ మానేరు ప్రాజెక్టులో 23.439 టీఎంసీలు 580 రోజులకు సరిపడే తాగునీటి నిల్వలు ఉన్నట్లు వివరించారు. ప్రతి గ్రామం, ఆవాసం, పట్టణానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు

2026 సెప్టెంబర్‌లో జిల్లాలో సగటు భూగర్భ జలమట్టం 3.65 మీటర్ల లోతులో నమోదైందని, 2025 సెప్టెంబర్‌తో పోలిస్తే 1.32 మీటర్ల మేర నీటి మట్టం తగ్గిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో 85,974 బోర్లు ఉండగా, 62 శాతం పనిచేస్తున్నాయని, 34 శాతం బోర్లలో తక్కువ నీటి దిగుబడి వస్తోందని, 4 శాతం బోర్లు ఎండిపోయాయని తెలిపారు.కోడిమ్యాలలో భూగర్భ జలమట్టం 10.23 మీటర్లు, కోరుట్లలో 8.22 మీటర్లు, జగిత్యాల పట్టణంలో 7.82 మీటర్లు, మల్యాలలో 7.60 మీటర్ల లోతులో ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కోరుట్లలో 3.19 మీటర్లు, జగిత్యాల పట్టణంలో 3.42 మీటర్లు, మల్యాలలో 3.30 మీటర్ల మేర నీటి మట్టం తగ్గినట్లు వివరించారు. భూగర్భ జలాల సూచిక ప్రకారం కోరుట్లలో మధ్యస్థ కరువు పరిస్థితులు, ఇబ్రహీంపట్నం, రాయికల్, భీమారం, కోడిమ్యాల, బీర్‌పూర్ మండలాల్లో స్వల్ప కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మిగిలిన 14 మండలాల్లో సాధారణ పరిస్థితులు ఉన్నట్లు వివరించారు. కోరుట్ల, కోడిమ్యాల, జగిత్యాల పట్టణం, మల్యాల ప్రాంతాల్లో భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఇంకుడు గుంతలు, బోరు రీఛార్జ్ పనులు, నీటి సంరక్షణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

విద్యుత్ సరఫరా పై నిరంతర పర్యవేక్షణ

వ్యవసాయానికి రోజుకు 10 గంటల వరకు విద్యుత్ సరఫరా జరుగుతోందని, సాధారణంగా ఉదయం 7.15 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు సరఫరా ఉంటుందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ రోజుకు సుమారు 220 మెగావాట్లుగా



ఉందని, జిల్లాలో 16,264 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 1,41,492 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం 33.32 శాతం, అక్టోబర్ 1 నుంచి 15 వరకు 61.89 శాతం పెరిగిందని వివరించారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను నిరంతరం పర్యవేక్షించాలని, అంతరాయాలు లేకుండా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో తొమ్మిది కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం కొనసాగుతోందని, కథలాపూర్ 132 కేవీ సబ్‌స్టేషన్‌ను 220 కేవీ స్థాయికి పెంచే పనులను 2027 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సౌర విద్యుత్‌కు సంబంధించి 1,068 కనెక్షన్లు, 12.68 మెగావాట్ల సామర్థ్యం ఉండగా, రూ.26.32 లక్షలు జమ చేసినట్లు వివరించారు.

నీటి సంరక్షణ పనులతో ఉపాధి కల్పన

జిల్లాలో 1,98,066 ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా, 99,491 క్రియాశీలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మొత్తం 2,79,900 మంది కూలీలకు గాను 1,37,273 మంది క్రియాశీలంగా ఉన్నారని వివరించారు. ప్రస్తుతం 4,527 పనులు కొనసాగుతున్నాయని, ప్రతి గ్రామపంచాయతీలో రోజుకు సుమారు 30 మంది చొప్పున మొత్తం 11,300 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు.వ్యవసాయ నీటి గుంతల నిర్మాణానికి 1,760 పనుల లక్ష్యం ఉండగా, 1,256 పనులు మంజూరయ్యాయని, 573 పనులు కొనసాగుతున్నాయని, 62 పనులు పూర్తయ్యాయని వివరించారు. సామూహిక ఇంకుడు గుంతలకు 601 పనుల లక్ష్యానికి గాను 342 మంజూరయ్యాయని, 29 కొనసాగుతుండగా 18 పూర్తయ్యాయని తెలిపారు. బోరు రీఛార్జ్ పనులకు 177 లక్ష్యంగా నిర్దేశించగా, 165 మంజూరై 138 పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. VB-G RAM G పథకం ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, గ్రామీణ ఉపాధి కల్పనకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ముందస్తు ఏర్పాట్లు

జిల్లాలో ఇప్పటి వరకు 22 డెంగ్యూ కేసులు, ఒక మలేరియా కేసు నమోదయ్యాయని, వడదెబ్బతో మరణాలు సంభవించలేదని కలెక్టర్ వివరించారు. 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరాలు, వడదెబ్బ చికిత్స కోసం ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 4,09,661 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 11.4 లక్షల పారాసిటమాల్ 500 మిల్లీగ్రాముల మాత్రలు, 29,870 డెంగ్యూ నిర్ధారణ కిట్లు, 46,310 మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నీటి వనరుల్లో క్లోరినేషన్ చేయడం, సురక్షిత తాగునీరు అందించడం, అవసరమైన చోట తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయడం, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అధికారులు యాసంగి సాగు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. వ్యవసాయ శాఖ ఇప్పటికే యాసంగిలో రెండు లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని ప్రతిపాదించిందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ లక్ష్యాన్ని ఎలా సాధిస్తారో సమీక్షించుకోవాలని సూచించారు. చెరువులు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, ఎస్ఆర్ఎస్పీ నుంచి నీటి విడుదల ఉండదని పేర్కొంటూ, ఈ పరిస్థితుల్లో వరి సాగును ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. యాసంగిలో కనీసం 10 ఎకరాల్లో కూడా వరి సాగును ప్రోత్సహించకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు.రాయికల్ చెరువు సుమారు 270 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, రాయికల్ పట్టణంలోని 16 వేల మంది జనాభాకు ఆ చెరువే ప్రధాన నీటి వనరు అని ఎమ్మెల్యే వివరించారు. చెరువులో వరి సాగు చేపడితే పట్టణ తాగునీటి అవసరాలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. 2020కు ముందు సాధారణ సీజన్‌లోనే చెరువు ఎండిపోయేదని, 2020లో కొత్త ఔట్‌లెట్ (ఓటీ) ఏర్పాటు చేసిన తర్వాతే నీటి నిల్వలు మెరుగుపడ్డాయని గుర్తుచేశారు. అందువల్ల అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.యాసంగి వ్యవసాయ ప్రణాళికను ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలకు అనుగుణంగా సవరించి, గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే తెలిపారు. రైతులతో చర్చించి తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను ఎంపిక చేయాలని సూచించారు. రెండు లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే తాగునీటి అవసరాలకు నీరు మిగలని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీరు రెండో పంటకు సరిపోదని, వేసవిలో చెరువులు ఎండిపోతే చుట్టుపక్కల బోర్లు కూడా ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎండిపోతున్న పంటలకు అవసరమైన సమయంలోనూ నీరు అందించాలంటే చెరువుల్లో కొంత నీటిని నిల్వ ఉంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణపైనా దృష్టి సారించాలని, ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు, చిన్న కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలు, తండాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.వాణి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.









కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ఐక్యతా చాటింపు

గజ్వేల్‌లో రెండోసారి అంగరంగ వైభవంగా అలయ్ బలయ్

గజ్వేల్:22 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పే లక్ష్యంతో గజ్వేల్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం రెండోసారి ఘనంగా జరిగింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గజ్వేల్ ప్రాంత విశిష్టతను చాటిచెప్పేలా రూపొందించిన ప్రత్యేక పాట కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.కులమతాలు, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ ఐక్యంగా ఉండాలనే సందేశాన్ని అలయ్ బలయ్ కార్యక్రమం చాటిచెప్పిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, యువకులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలకు నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులోనూ ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని కమిటీ సభ్యులు మంతూరి నాగరాజు గౌడ్, మల్లికార్జున్, బారు అరవింద్, ఉప్పల ప్రవీణ్, గుప్తా, మద్ది నరేందర్, శ్రీనివాస్, కొత్తపల్లి భారత్ గౌడ్ తెలిపారు.

4వ బెటాలియన్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వ్యాస రచన పోటీలు

హనుమకొండ అక్టోబర్ 22 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,బహుజన విప్లవ వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు 4వ బెటాలియన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 4వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎస్.శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. అణచివేతపై, పెత్తందారుల అరాచకాలపై ఎదిరించి నిలిచిన వీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం,వారి హక్కుల కోసం సాయన్న చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పండుగ సాయన్న తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రసిద్ధి.సమాజంలో వెనుకబడిన, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహనీయుల ఆశయాలను,వారి పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.తర్వాత పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులకు వ్యాస రచన



పోటీలు నిర్వహించారు. 1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలిసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు. 2.పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర -సోషల్ మీడియాకు బానిస కాకుండా ఉండటం ఎలా ..3.క్షేత్ర స్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కమాండెంట్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు ఆధ్వర్యంలో ఆర్ఐ రాంప్రసాద్,ఆర్ఎస్ఐలు సంపత్,సురేందర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజు,మెడికల్ ఆఫీసర్ డా.అరుణ్,ఎఒ వసీం ఫర్హానా,ఆర్ఐలు కార్తీక్, రాజ్ కుమార్,రాంప్రసాద్,కృష్ణ, ఆర్ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

డంపింగ్ డైలమా..!

- ప్రస్తుతం ఉన్న యార్డ్‌ను మార్చేందుకు విఫలయత్నం
- మూడు చోట్ల స్థలాన్ని పరిశీలించినా ఫలితం శూన్యం
- ఉన్న చోటే యంత్రాల ఏర్పాటుకు అధికారుల నిర్ణయం

మహబూబ్‌నగర్ : పాలమూరు కార్పొరేషన్‌లో డంపింగ్‌యార్డ్ సమస్య కొలిక్కిరావడం లేదు. అందుకోసం చేస్తున్న ప్రయత్నాలేవీ ఆశించిన ఫలితాలివ్వడం లేదు. రెండు అడుగులు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లుగా డంపింగ్ యార్డ్ వ్యవహారం డైలమాలో పడింది. ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో వుణె మోడల్‌లో యత్రాలను ఏర్పాటుచేసి 'డైలీ జీరో' విధానం అమలు చేయాలని నిర్ణయించారు. అందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినా, సానుకూల పరిస్థితులు లేకపోవడంతో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. పాలమూరు మునిసిపాలిటీ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయినా, అందుకు తగిన శానిటేషన్ సిబ్బందిని పెంచకపోవడం, యంత్రాలు, వాహనాలు ఏర్పాటు చేయకపోవడం సమస్యగా మారింది. కార్పొరేషన్ స్థాయిలో ఆదాయాన్ని పెంచుకోవడంపై కూడా అధికార యంత్రాంగం దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి.

ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు

కోయిలకొండ ఎక్స్‌రోడ్ సమీపంలో ప్రస్తుతం ఉన్న 25 ఎకరాల్లో ఉన్న డంపిగ్ యార్డును రెండు



దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారు. ఇక్కడ తడి, పొడి చెత్తను వేరుచేయడం (సెగ్రిగేషన్) ఆశించిన స్థాయిలో జరగకపోవడం, బయో మైనింగ్ (డంపింగ్ యార్డులో తవ్వకాలు జరిపి చెత్త రీసైక్లింగ్, వ్యర్థాలను శుభ్రం చేయడం) యంత్రాలు లేకపోవడంతో రోజురోజుకూ చెత్త గుట్టలా పేరుకుపోతోంది. వాటిని తగులబెట్టినప్పుడు చుట్టుపక్కల కాలనీల్లో పొగ అలుముకొని తీవ్ర సమస్య ఎదురవుతోంది. దీంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్‌యార్డును మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రయత్నాలు విఫలం

కొత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు కార్పొరేషన్ పరిధిలో మూడు చోట్ల స్థలాలను పరిశీలించారు. మహబూబ్‌నగర్ – భూత్పూర్ మధ్య హన్వాడ వద్ద స్థలాన్ని పరిశీలించారు. కానీ, నియోజకవర్గం మారుతుండటంతో అభ్యంతరాలు వస్తాయని భావించిన అధికార యంత్రాంగం ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నది. తర్వాత చిన్నదర్పల్లి శివారులో 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించి కలెక్టర్ అనుమతి కోసం ఫైల్ పంపించారు. ఆ స్థలం సమీపంలో కొత్తచెరువు ఉండటంతో నీరు కలుషితం అవుతుందని భావించడంతో ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు. చివరకు 11వ డివిజన్ శివారులో 40 ఎకరాల స్థలం ఉన్నదని, అక్కడ అవసరమైన యంత్రాలు ఏర్పాటు చేసి, ఏ రోజు సేకరించిన చెత్తను ఆ రోజే శుభ్రం చేసే ప్రక్రియ (జీరో డైలీ)ని అమలు చేయాలి నిర్ణయించారు. ఈ విధానాన్ని అమలుచేస్తున్న వుణెకు అధికారులు, కౌన్సిల్ సభ్యులు వెళ్ళి పరిశీలించారు. ఆ విధానాన్ని ఇక్కడా అమలు చేయాలని జూలై 8న జరిగిన కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు. కానీ డంపింగ్‌యార్డ్ ఏర్పాటుకు కాలనీవాసుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే మౌలాలి గుట్టలో 10 ఎకరాల స్థలం ఉన్నా, రవాణాకు ఇబ్బందిగా మారుతుందని యంత్రాంగం భావిస్తోంది.

సమస్యగా స్థల సేకరణ

డంపింగ్‌యార్డ్ మార్పునకు స్థల సేకరణే ప్రధాన సమస్యగా మారడంతో ప్రస్తుత డంపింగ్‌యార్డ్‌లోనే యంత్రాలను ఏర్పాటుచేసి సెగ్రిగేషన్ చేయాలని యోచిస్తున్నారు. త్వరలోనే బయో మైనింగ్ ఏర్పాటు చేసి చెత్తను ఏ రోజుకారోజు సెగ్రిగేషన్ చేయాలని నిర్ణయించారు. కార్పొరేషన్ పరిధిలో ప్రతీ రోజు 110 మెట్రిక్ టన్నుల వరకు చెత్త ఉత్పత్తి అవుతుంది. సెగ్రిగేషన్ చేయకపోతే ప్రస్తుతం ఉన్న యార్డ్ సరిపోయే పరిస్థితి లేదు. ప్రతీ రోజు ఎక్స్‌కవేటర్‌తో చెత్తను నెట్టివేస్తున్నా అది ముందుకు వస్తోంది. సమస్య పరిష్కారానికి బయోమైనింగ్ ద్వారా 'డైలీ జీరో' విధానం అమలు చేయడమే మార్గం. లేకుండా డంపింగ్ యార్డ్ సమస్య పాలమూరు కార్పొరేషన్‌కు మరింత తలనొప్పిగా మారనున్నది.

మల్దకల్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

- నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశం



గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజా కలం):

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సహజ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణుల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు వంద శాతం జరిగేలా చూడాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రక్త, మూత్ర పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు సకాలంలో వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, కుక్కకాటు, పాముకాటు బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు అవసరమైన మందులు, వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాల్లో నిరంతరం పరిశుభ్రత పాటిస్తూ రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. గర్భిణుల కోసం ఏర్పాటు చేస్తున్న యోగా కేంద్ర భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప రాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎండిన చెరువుల్లో చేపపిల్లలు బతికేదెట్లా?

రూ.133 కోట్ల ప్రజాధనం బురదపాలు చేసేందుకు మత్స్యశాఖ కసరత్తు!

వర్షాభావంతో ఎండిపోయిన 12,944 చెరువులు- అయినా పంపిణీకి అధికారుల తొందర

నిబంధనల సడలింపుపై కాంట్రాక్టర్ల ఒత్తిళ్లు - చేపపిల్లల సరఫరా కంటే.. ప్రత్యక్ష నగదు బదిలీకి మత్స్యకారుల డిమాండ్

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు ఛాయలు అలుముకుంటున్న వేళ మత్స్యశాఖ తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి.తీవ్ర వర్షాభావం వల్ల చెరువుల్లో నీటిమట్టం ఘోరంగా పడిపోయినప్పటికీ, రూ.133 కోట్ల ఖర్చుతో చేపపిల్లల ఉచిత పంపిణీ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవడంపై మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 28,678 నీటి వనరుల్లో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను పోయడానికి మత్స్యశాఖ ఇటీవల టెండర్లు ఖరారు చేసింది. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబరు మధ్య కురిసే వర్షాలతో చెరువులు నిండిన తర్వాత ఈ కార్యక్రమం చేపడితే మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుంది. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో17 శాతం లోటు వర్షపాతం నమోదైంది.నీటిపారుదల శాఖ నివేదిక ప్రకారం చిన్న నీటిపారుదల పరిధిలోని17,677 చెరువుల్లో సగానికి పైగా నీటి నిల్వలు పడిపోగా,12,944 చెరువులు పూర్తిగాఎండిపోయాయి.ఇలాంటి పరిస్థితుల్లో చేపపిల్లలను పోస్తే అవి బతికే అవకాశం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

మరోవైపు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే మత్స్యశాఖ నిబంధనలను సడలిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పథకం నిబంధనల ప్రకారం కనీసం 6 నెలల పాటు నీటి నిల్వ ఉండి, 50 శాతం నీటిమట్టం ఉన్న చెరువుల్లోనే చేపపిల్లలను వేయాలి. అందువల్ల చేపపిల్లలు వేసేందుకు కలెక్టర్లు, స్థానిక అధికారులు వెనకాడటంతోకాంట్రాక్టర్లు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. నీటి నిల్వ పమిరిమితిని 50 శాతం నుంచి 33 శాతానికి తగ్గిస్తూ సవరణ ఉత్తర్వులు జారీ చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారనే చర్చ జరుగుతోంది. లాభాల కోసం ప్రాజెక్టును త్వరగా ముగించాలనే కాంట్రాక్టర్ల తాపత్రయం వల్ల రూ.133 కోట్ల నిధులు నీళ్లపాలు కానున్నాయని మత్స్యకార సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎండిపోయిన చెరువుల్లో చేపపిల్లలను వేసి నిధులను వృథా చేయడానికి బదులుగా, 'రైతుభరోసా' తరహాలో ఆ నిధులను మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలకు నేరుగా నగదు బదిలీ చేయాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించడమే లక్ష్యం

కమ్యూనిటీ కిచెన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజా కలం):

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నిర్మిస్తున్న కమ్యూనిటీ కిచెన్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాల నిర్మాణం, వంట యంత్రాల ఏర్పాటు, ఆహార పదార్థాల నిల్వకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పూర్తికావాల్సిన పనులను గుర్తించి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం, అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో తెలంగాణ స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. కమ్యూనిటీ కిచెన్‌లో ఆహార తయారీ, పంపిణీ, నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వంట యంత్రాలు సురక్షితంగా పనిచేసేలా చూడటంతో పాటు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. యంత్రాల వినియోగం, నిర్వహణపై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. వంట చేసే ప్రదేశాలు, వంట పాత్రలు, ఆహార పదార్థాల నిల్వ ప్రాంతాలు, పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటశాలలో పనిచేసే సిబ్బందికి ఆహార తయారీ, ఆహార భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత, వంట పరికరాల వినియోగం, వంటశాల నిర్వహణపై తగిన శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక గ్రామాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వంటశాల నిర్వహణపై తగిన శిక్షణ అందించాలని తెలిపారు.

కమ్యూనిటీ కిచెన్‌కు రాకపోకలు సులభంగా ఉండేలా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, వంటశాలకు అనుసంధానంగా సీసీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, హరే కృష్ణ మూవ్‌మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీ, గ్రామ సర్పంచ్ కె. భగవంతు, ఉపసర్పంచ్ దేవమ్మ, గ్రామ నాయకులు వెంకటరెడ్డి, మల్లప్ప, వార్డు సభ్యులు బుడ్డన్న, వెంకటన్న, దేవన్న, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ 17వ వార్డులో ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

రూ.1,35,116కు అమ్మవారి లడ్డూ వేలంపాట దక్కించుకున్న లింగం గారి వినయ్ గౌడ్

గజ్వేల్:22 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బుధవారం అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాకారుల ఆటపాటలు, మహిళల దాండియా నృత్యాలు, చిన్నారుల సందడితో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యుడు ఎర్రవాడ బాలకృష్ణ మాట్లాడుతూ. గత పదేళ్లుగా ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి,బుధవారం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అమ్మవారి లడ్డూ వేలంపాటలో ఆదర్శ యూత్ సభ్యుడు లింగం గారి వినయ్ గౌడ్ రూ.1,35,116కు లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం పెద్ద సంఖ్యలో మహిళలు దాండియా నృత్యాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, కాలనీ ప్రజల సందడి మధ్య అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ ఉత్సవ సేవా సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు,కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అన్ని వర్గాల నాయకుడు పండుగ సాయన్న

గూడూరు గ్రామంలో ఘనంగా 174వ జయంతి వేడుకలు



కందుకూరు, అక్టోబర్ 22, (ప్రజా కలం)

బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని వక్తలు కొనియాడారు.

పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి సందర్భంగా కందుకూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ... జాగీర్దారీ వ్యవస్థ, నిజాం పరిపాలన, పట్వారీ వ్యవస్థలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహనీయుడు పండుగ సాయన్న అన్నారు. హక్కుల సాధన కోసం దండు ఏర్పాటు చేసి, భూస్వాములు, రజాకార్లు దోచుకున్న ధనాన్ని తిరిగి తీసుకొచ్చి పేద ప్రజలకు పంచిన గొప్ప యోధుడని కొనియాడారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహించడం హర్షణీయమని, పండుగ సాయన్న అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భిక్షపతి, జంగయ్య, లతా శ్రీహరి, ఉప సర్పంచ్ మల్లేష్, డాక్టర్ కొర్వి బాలకృష్ణ, పి. శ్రీనివాస్, సాయిలు, గ్రామ శాఖ అధ్యక్షుడు మధుమోహన్ ముదిరాజ్, కందుకూరు మండల జనరల్ సెక్రటరీ కొర్వి సురేందర్, పి. సురేష్, పి. ప్రభాకర్, పి. రామకృష్ణ, పి. శ్రీను, పి. చింటూ, పి. నరేష్, పి. అరవింద్, పి. మహేందర్, డి. శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తాజా మాజీ సర్పంచ్ కొల్చేల్మి స్వామి

లింగవ్వ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గజ్వేల్: అక్టోబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బండమిది లింగవ్వ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొల్చేల్మి స్వామి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా లింగవ్వ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తన వంతు సహకారం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. లింగవ్వ మృతి పట్ల లక్ష్మాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

పౌరుషానికి ప్రతీక పండగ సాయన్న

కులాలు, పార్టీలకు అతీతంగా ఆయన సేవలను స్మరించుకోవాలి

- గజ్వేల్‌లో పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు కృషి.
- జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్షణీయం.
- టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



గజ్వేల్, అక్టోబర్ 22 (ప్రజాకలం ప్రతినిధి):

పేదల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన దివంగత పండగ సాయన్న పౌరుషానికి ప్రతీకగా నిలిచారని,ఆయన స్ఫూర్తితో ముదిరాజ్ యువత ముందుకు సాగుతూ తమ హక్కులను సాధించుకోవాలని హైకోర్టు న్యాయవాది, టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన పండగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పండగ సాయన్న సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం హర్షణీయమని యాదగిరి పేర్కొన్నారు.భూస్వాముల కుట్రలకు సాయన్న బలయ్యారని అభిప్రాయపడ్డారు.పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని,కులాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా పండగ సాయన్నను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల ఆరాధ్యుడిగా నిలిచిన పండగ సాయన్నను రాబిన్‌హుడ్‌గా అభివర్ణిస్తూ,సంపన్నుల వద్ద ఉన్న సంపదను పేదలకు పంచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు.పెత్తందారులు,నిజాం పాలకులు,దొరలకు వ్యతిరేకంగా పోరాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని వివరించారు.

గజ్వేల్‌లో పండగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు కృషి

పండగ సాయన్న చరిత్ర,సేవలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా గజ్వేల్‌లో ఆయన అద్భుత విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు కొట్టాల యాదగిరి ముదిరాజ్ తెలిపారు. యువత సాయన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్,ఎర్రవల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు,పల్లె పహాడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సింగరమైన నవీన్, చింతకింది కనకయ్య,నాగరాజు, కొండకింద యాదగిరి,మన్నె కనకయ్య, శివలింగ కృష్ణ,ఎల్లేశం,శ్రీరామ్ కృష్ణ, కాటు జయరాములు,కొండపాక మండల ముదిరాజ్ అధ్యక్షులు జిర్ర రాజు, సొప్పరి సుదర్శన్,వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా లింగారెడ్డిపల్లి సేవా సమితి.

రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకుల అందజేత.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 22.

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే లింగారెడ్డిపల్లి సేవా సమితి లక్ష్యమని గ్రామ ఉప సర్పంచ్ తోట శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం ఇటీవల మృతి చెందిన కొత్తోల్ల ఎల్లవ్వ



కుటుంబానికి సేవా సమితి ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మానవ సేవే మాధవ సేవ' అనే నినాదంతో సేవా సమితి నిరంతరం పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షాదుల్లా, మాజీ ఎంపీటీసీ స్వామి, వార్డు సభ్యుడు మహిపాల్, మాజీ ఉప సర్పంచ్ మల్లేశం, నాగేష్, ఎల్లం, అనిల్, దేవదానం, నవీన్, స్వామి, కృపాకర్, విశాల్‌త, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఘన నివాళులు

గజ్వేల్:22 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన పండుగ సాయన్న ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు.ఆయన జయంతిని అధికారిక రాష్ట్ర వేడుకగా గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,కాంగ్రెస్ నాయకులు గుంటుకు శ్రీనివాస్,నక్క రాములు, కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

-పెండింగ్ పనులు పూర్తి చేయాలి. - నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి
- మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలకు కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి



గజ్వేల్, అక్టోబర్ 22
(ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలను కలిసి వినతిపత్రం అందజేశారు.గత మూడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న రింగు రోడ్డు,రోడ్ల విస్తరణ పనులతో పాటు ప్రభుత్వ కార్యాలయాల మరమ్మతులు, నూతన భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో గజ్వేల్‌కు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు రాష్ట్రస్థాయి పదవుల్లో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు నర్సారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, లీగల్ సెల్ నాయకుడు సాజిద్ బేగ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి,కేసర వెంకటేష్, సమీర్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంటేరు కొండల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారులకు చెక్..రైతులకు భరోసా..

- బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలి..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్..

పటాన్‌చేరు, అక్టోబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. దళారుల చేతుల్లో



మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో ముత్తంగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. గత మూడు సంవత్సరాల్లో ఐదు పంటలకు బోనస్ చెల్లించలేదని ఎమ్మెల్యే విమర్శించారు. పెండింగ్ బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సన్న వడ్ల ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు రూ.2,461 మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ కలిపి మొత్తం రూ.2,961 చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి సహకార సంఘం అధ్యక్షుడు భిక్షపతి, డైరెక్టర్లు, నాయకులు అంతిరెడ్డి, శివారెడ్డి, నరేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, రామచందర్, అధికారులు, రైతులు పాల్గొన్నారు..

అమీన్‌పూర్‌లో దుర్గామాతకు ఘన వీడ్కోలు

- దుర్గామాత నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..

పటాన్‌చేరు, అక్టోబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు నియోజకవర్గం అమీన్‌పూర్‌లో దుర్గామాత నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమంలో పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, దుర్గామాత ఆరాధన శక్తి, ధైర్యం, ధర్మానికి నిదర్శనమని పేర్కొన్నారు. శరన్నవరాత్రులు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతిబింబాలని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంచుతాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..





అంబేడ్కరైట్ పాంథర్ సునీల్ ఖాంబె ఇక లేరు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబరు 22:

ముంబై మహానగరాన్ని అంటుకొని ఉన్న థానే పట్టణం కార్మిక పోరాటాలకు, నీలి జెండాల కలయికల పోరు భూమిగా గుర్తింపు ఉంది. దివంగత సునీల్ ఖాంబే (60) అంబేడ్కరైట్ ఉద్యమానికి కేంద్ర బిందువుగా నిలిచారు. ఆయన సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం మధ్యాహ్నం బౌద్ధ పద్ధతిలో అంత్యక్రియలు జరిగాయి. గతంలో అతను ఎన్నికల వేళల్లో బూత్ లకు వెళ్ళి "ఇవిఎం మెషీన్లను ధ్వంసం" చేశారు. అప్పుడు ఆయన జాతీయ వార్తల్లో నిలిచారు. థానే రైల్వే స్టేషన్ బయట నిలువెత్తు బాబాసాహెబ్ విగ్రహాన్ని నెలకొల్పడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. స్థానిక శివసేన (నేర ప్రవృత్తిగల) నాయకుని కాలర్ పట్టి బెదిరించిన సహస యోధుడు అంటూ ఘన చరిత్ర ఉంది. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేశారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించడానికి గత రెండు రోజుల నుంచి రాష్ట్ర నాయకులు, అనేక జిల్లాల నుంచి బహుజన నాయకులు వచ్చి ఘనంగా నివాళి అర్పించారు. అయితే ఆయన రాజకీయంగా పలు బహుజన పార్టీలలో ఉంటూ బయటకు వచ్చారు. కానీ ఒక నిజమైన నిస్వార్థ ధైర్యశాలి "అంబేడ్కరైట్ పాంథర్" ఇక లేరు. ఇది దళిత సమాజానికి తీరని లోటు అంటుంది బహుజన లోకం.

ఆయుష్ శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం!

-:ఐదు విభాగాల్లో ఆరు పోస్టుల భర్తీ.

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 22 (ప్రజా కలం ప్రతినిధి) :జిల్లా ఆయుష్ శాఖలో నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) ద్వారా అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.



ఖాళీల వివరాలు ఇవీ..
- పీజీ మెడికల్ ఆఫీసర్ -- 1
- ఆయుష్ మెడికల్ ఆఫీసర్ -- 2
- డైటీషియన్ -- 1
- సైకలాజికల్ కౌన్సిలర్ -- 1
- యోగా ప్రొఫెషనల్ -- 1

పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ rajannasircilla.telangana.gov.in ను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

గాజుల మణెమ్మ మృతికి జర్నలిస్టుల సంతాపం

మహేశ్వరం, అక్టోబరు 22 (ప్రజాకలం):

మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన ప్రజాతంత్ర విలేకరి గాజుల నర్సింహా మాతృమూర్తి గాజుల మణెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, మహేశ్వరం సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం మణెమ్మ భౌతికకాయాన్ని సందర్శించిన రఘుపతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృమూర్తిని కోల్పోవడం తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మహేశ్వరం జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు తడక నర్సింహా, దానప్పగారి శేఖర్, నగేష్ తదితర పాత్రికేయులు పాల్గొని మణెమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు సత్కారం.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం: సొక్కం స్వామి.

దుబ్బాక ప్రజాకలం అక్టోబర్ 22.

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్న ఆరేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులను అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ మండల అధ్యక్షుడు సొక్కం స్వామి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రతిభ కనబరచడం గ్రామానికి గర్వకారణమన్నారు. గ్రామానికి చెందిన బొమ్మ మేరమ్మ--ధనియాలు దంపతుల కుమారుడు బొమ్మ అనుక్ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో, సుమంజిగారి మమత--భాస్కర్ దంపతుల కుమార్తె సుమంజిగారి ఉదయశ్రీ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులో ప్రోత్సహించాలని, వైద్య విద్యను పూర్తి చేసిన అనంతరం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్ట రాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్, కొత్తపల్లి ఉపసర్పంచ్ స్వామి, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు దాతర్ పల్లి భాస్కర్, ఆర్గనైజర్ శ్రవణ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, అశోక్, గ్రామస్తులు ప్రశాంత్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండ

- సమస్యల పరిష్కారానికి సీపీ సాయి చైతన్య ఆదేశం
-కమిషనరేట్‌లో పోలీస్ సంక్షేమ సదస్సు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) అక్టోబరు 22:

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు యావత్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో 21 మంది అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేక సంక్షేమ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ అమరుల కుటుంబ సభ్యులతో ఒక్కొక్కరిగా మాట్లాడి వారి బాగోగులు, సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి అందిన సహాయం, ఇంకా అందవలసిన సంక్షేమ ఫలాలపై సుదీర్ఘంగా చర్చించారు. బాధితులు వ్యక్తపరిచిన పలు సమస్యలపై స్పందించిన కమిషనర్, వాటి పరిష్కారానికి తక్షణమే సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. అమరుల కుటుంబాలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా వెన్నంటి ఉండి ధైర్యాన్ని కల్పించాలని ఆదేశించారు.

ఈ సదస్సులో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, ఎ. జగతి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీను మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

బొమ్మలరామారం, అక్టోబర్ 22(ప్రజా కలం)

విద్యార్థులు,చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాల భవనాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశిం చారు.గురువారం రోజున బొమ్మలరామారం మండలం,సోలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్ర భవనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలావస్థకు చేరుకోవడంతో వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, గ్రామంలో మొత్తం ఎంతమంది పాఠశాల వయస్సు పిల్లలు ఉన్నారు,వారిలో ఎంతమంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించి,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా



తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

అనంతరం రామునితండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.చిన్నారులకు వంట తయారీ,ఆహార పంపిణీకి అనుకూలంగా ఉండేలా కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు,చిన్నారులకు సురక్షితమైన వాతావరణం, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల,జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఈ విద్యా సంవత్సరం నుంచి జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, విద్యార్థుల వసతి, ఇతర మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు, వారు పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన వసతి,బోధన సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి రోజా రాణి,మండల తాహసిల్దార్ పి.రాధ,ఎంపిడిఓ శ్యామల సోలిపేట గ్రామ సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,వార్డు సభ్యులు పూడూరు ఆంజనేయులు గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన లక్ష్మీ నర్సింహారెడ్డి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు దసరా శుభాకాంక్షలు

కడ్తాల్, అక్టోబరు 21 (ప్రజాకలం): బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ లక్ష్మీ నర్సింహారెడ్డి తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లను కూడా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతిసౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు లక్ష్మీ నర్సింహారెడ్డి తెలిపారు.



దుబాయ్ లో బతుకమ్మ వేడుకలపై చర్చ.!

-సమన్వయం,పారదర్శకత లోపంతో విమర్శలు.
-ప్రభుత్వ నిర్వహణపై సమీక్షకు ప్రవాసీయుల డిమాండ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా కలం ప్రతినిధి అక్టోబర్ 22 :

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఇటీవల దుబాయ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించింది. ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణ,ఆహ్వానాల పంపిణీ,సమన్వయం,ఖర్చుల వివరాలపై చర్చ మొదలైంది. దుబాయ్ లో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకల్లో ఆశించిన స్థాయిలో ప్రవాస తెలంగాణ సమాజం స్పందించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండటంతో నిర్వహణ తీరుపై సమీక్ష జరగాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పోస్టర్ మూడుసార్లు మారడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున దుబాయ్ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తికి అధికారిక ఆహ్వానం అందలేదనే అంశం కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ప్రతినిధులు కార్యక్రమం ముగిసిన వెంటనే తిరిగి వెళ్లాల్సి రావడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు సైతం వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు ఎవరికి,ఏ ప్రాతిపదికన అప్పగించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రచారం,ఆహ్వానాల పంపిణీలో లోపాలు జరిగాయా..! ప్రవాస తెలంగాణ సంఘాలు,కార్మిక ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతవరకు ఉందనే అంశాలపై స్పష్టత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా దుబాయ్ లో నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి అయిన ఖర్చు,నిధుల వనరులు, వినియోగంపై వివరాలు వెల్లడించాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే నిధుల దుర్వినియోగానికి సంబంధించి ధ్రువీకరించిన ఆధారాలు అందుబాటులో లేనందున ఈ అంశంపై నిర్వాహకుల అధికారిక వివరణ కీలకంగా మారింది. బతుకమ్మ పండగ తెలంగాణ ఆత్మగౌరవానికి,సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. గల్ఫ్‌లోని తెలంగాణ కార్మికులు,ప్రవాస కుటుంబాల భాగస్వామ్యంతో ఇలాంటి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దుబాయ్ బతుకమ్మ వేడుకపై తలెత్తిన ప్రశ్నలకు నిర్వాహకులు సంబంధిత ప్రభుత్వ ప్రతినిధులు స్పందించి నిర్వహణ తీరుపై సమీక్ష చేపడతారా.!భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో సమన్వయం, పారదర్శకతను మరింత మెరుగుపరుస్తారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.





ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశంలో కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్, మేడ్చల్ జిల్లా (ప్రతినిధి) మహబూబ్‌నగర్-- రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ లో ఉమ్మడి మహబూబ్‌నగర్-- రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా నియమితులైన జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు హాజరయ్యారు.ఈసందర్భంగా ఎన్నికల ప్రచార వ్యూహాలు, పట్టభద్రుల ఓటర్లను సమన్వయం చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. ఈసందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, పట్టభద్రుల ఓటర్లను కలిసి పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నియోజకవర్గ ఇంచార్జులు, ణజజ సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, SC, ST, NSUI, INTUC విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగ ఖాళీలు

-కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీకి నోటిఫికేషన్ జారీ



మేడ్చల్, అక్టోబరు 22
(ప్రజాకలం ప్రతినిధి):

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వివిధ ఉద్యోగ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. జాతీయ ఆరోగ్య మిషన్, పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ పథకాల కింద ఖాళీగా ఉన్న పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. ఆనంద్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న తేదీల్లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.మొత్తం 16 రకాల పోస్టుల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు, వేతన వివరాలు ఇలా ఉన్నాయి.

వైద్యాధికారులు -- 17
బస్తీ దవాఖానాల కోసం 17 వైద్యాధికారి పోస్టులు ఉన్నాయి. వైద్య విద్యలో పట్టా పొంది, తెలంగాణ రాష్ట్ర వైద్య మండలిలో నమోదు కలిగి ఉండాలి. నెలకు రూ.52 వేల వేతనం చెల్లిస్తారు.

సిబ్బంది నర్సులు -- 32
బస్తీ దవాఖానాల్లో 32 సిబ్బంది నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నర్సింగ్‌లో పట్టా, సాధారణ నర్సింగ్--మంత్రసాని శిక్షణ లేదా సంబంధిత ఉన్నత విద్యార్హత కలిగి ఉండాలి. తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ మండలిలో నమోదు తప్పని సరి. నెలకు రూ.29,900 వేతనం ఉంటుంది.

సహాయక సిబ్బంది -- 8
బస్తీ దవాఖానాల్లో 8 సహాయక సిబ్బంది పోస్టులు ఉన్నాయి. పదో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. నెలకు రూ.15,600 వేతనం చెల్లిస్తారు.

మధ్యస్థాయి ఆరోగ్య ప్రదాతలు -- 13
జాతీయ ఆరోగ్య మిషన్ కింద 13 పోస్టులు ఉన్నాయి. వైద్య విద్యలో పట్టా, ఆయుర్వేద వైద్య విద్యలో పట్టా లేదా నర్సింగ్‌లో పట్టాతోపాటు సంబంధిత మండళ్లలో నమోదు కలిగి ఉండాలి. అర్హతను బట్టి నెలకు రూ.40 వేల నుంచి రూ.29,900 వరకు వేతనం ఉంటుంది.

జిల్లా వ్యాధి విజ్ఞాన నిపుణుడు -- 1
వ్యాధుల వ్యాప్తి, నియంత్రణకు సంబంధించిన విభాగంలో ఒక పోస్టు ఖాళీగా ఉంది. వైద్య విద్యలో పట్టాతోపాటు ప్రజారోగ్యం, నివారణ--సామాజిక వైద్యం తదితర విభాగాల్లో ఉన్నత విద్యార్హత కలిగిన వారు అర్హులు. ప్రజారోగ్య రంగంలో అనుభవం ఉన్న అభ్యర్థులకు కూడా నిబంధనల మేరకు అర్హత ఉంటుంది. నెలకు రూ.50 వేల వేతనం చెల్లిస్తారు.

వ్యాధి నియంత్రణ విభాగం నర్సు -- 1
వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద ఒక సిబ్బంది నర్సు పోస్టు ఉంది. నర్సింగ్‌లో పట్టా లేదా సాధారణ నర్సింగ్--మంత్రసాని శిక్షణతోపాటు తెలంగాణ నర్సింగ్ మండలిలో నమోదు ఉండాలి. నెలకు రూ.29,900 వేతనం ఉంటుంది.

సహాయక నర్సు--మంత్రసాని -- 8
పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ కింద 8 పోస్టులు ఉన్నాయి. బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్త శిక్షణ పూర్తి చేసి సంబంధిత నర్సింగ్ మండలిలో నమోదు కలిగి ఉండాలి. ప్రత్యామ్నాయంగా ఇంటర్మీడియట్‌తోపాటు నిర్దేశిత ఆరోగ్య కార్యకర్త శిక్షణ, ప్రభుత్వ ఆసుపత్రిలో క్లినికల్ శిక్షణ లేదా శిక్షణార్థి సేవ పూర్తి చేసి ఉండాలి. నెలకు రూ.27,300 వేతనం చెల్లిస్తారు.

ప్రయోగశాల సాంకేతిక నిపుణులు -- 16
పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ కింద 16 ప్రయోగశాల సాంకేతిక నిపుణుల పోస్టులు ఉన్నాయి. ఇంటర్మీడియట్ తోపాటు వైద్య ప్రయోగశాల సాంకేతిక విద్యలో డిప్లొమా లేదా ధ్రువపత్ర కోర్సు పూర్తి చేసి ఉండాలి. సంబంధిత పారామెడికల్ మండలిలో నమోదు అవసరం. నెలకు రూ.27,300 వేతనం ఉంటుంది.

ఔషధ నిపుణులు -- 2
రెండు ఔషధ నిపుణుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఔషధ తయారీ విద్యలో పట్టా లేదా డిప్లొమా కలిగి ఉండాలి. తెలంగాణ ఫార్మసీ మండలిలో నమోదు తప్పనిసరి. నెలకు రూ.27,300 వేతనం చెల్లిస్తారు.

సిబ్బంది నర్సులు -- 17
పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ కింద మరో 17 సిబ్బంది నర్సుల పోస్టులు ఉన్నాయి. నర్సింగ్‌లో పట్టా లేదా సాధారణ నర్సింగ్--మంత్రసాని శిక్షణతోపాటు తెలంగాణ నర్సింగ్ మండలిలో నమోదు కలిగి ఉండాలి. నెలకు రూ.29,900 వేతనం ఉంటుంది.

ప్రజారోగ్య నిర్వహణ అధికారి -- 1
పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఒక ప్రజారోగ్య నిర్వహణ అధికారి పోస్టు ఉంది. దంత వైద్యం, ఆయుష్, నర్సింగ్, జీవశాస్త్రాలు లేదా సామాజిక శాస్త్రాల్లో పట్టాతోపాటు ప్రజారోగ్యం, సామాజిక ఆరోగ్యం లేదా నివారణ--సామాజిక వైద్యంలో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలి. ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ, వ్యాధుల పర్యవేక్షణ, ప్రజల భాగస్వామ్యం, వివిధ శాఖల సమన్వయం, అవగాహన కార్యక్రమాలు, నాణ్యత నియంత్రణ, పర్యవేక్షణ, మూల్యాంకనం వంటి విభాగాల్లో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టుల పూర్తి వివరాలు, దరఖాస్తు తేదీలు, వయోపరిమితి, ఎంపిక విధానం తదితర అంశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించాలని అధికారులు సూచించారు.

ఎల్‌నినో ముప్పు..ముందస్తు నీటి భద్రతకు ప్రణాళిక

ప్రతి పొలంలో పంట కుంట..
ప్రతి ఇంటా ఇంకుడు గుంత

బీబీనగర్, అక్టోబర్ 22 (ప్రజాకలం):


ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు అవసరమైన పనులను గుర్తించి చేపట్టాలని జెడ్పీ సీఈవో శోభారాణి సూచించారు. గురువారం బీబీనగర్ మండలం ఎర్రబెల్లితండ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. రానున్న ఎనిమిది నెలల్లో



తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలిపారు. ప్రతి రైతు పొలంలో పంట కుంట, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత, గ్రామంలో ఊటకుంటల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలన్నారు. నీటి వృథాను అరికట్టి, భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్థులు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా వీబీ-గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టగల పనులను గుర్తించాలని తెలిపారు. వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదలకు దోహదపడే పనులపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. నీటి వనరులను కాపాడుకోవడం ద్వారా కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, అక్టోబర్ 22 (ప్రజాకలం): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును పలువురు పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి పార్లమెంటరీ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ కురుమ, కొమురవెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సెల్వెల్ల సంపత్ కురుమ, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనాల జీవో 6ను అమలు చేయాలి

- 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో ధర్నా విజయవంతం చేయండి
-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి



బీబీనగర్, అక్టోబర్ 22 (ప్రజాకలం):

పరిశ్రమల్లో కనీస వేతనాల జీవో 6ను అమలు చేయడంతోపాటు కార్మికుల హక్కులను పరిరక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుళ దినాల ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బోనస్‌ను కార్మికులకు చెల్లించా లని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, సెలవు లు, ఎనిమిది గంటల పని విధానం, గ్రాట్యుటీ, అదన పు పనికి రెట్టింపు వేతనం వంటి చట్టబ ద్ధమైన సౌక ర్యాలను యాజ మాన్యాలు తప్పనిసరిగా కల్పించా లన్నారు. నిబంధనలు అమలు చేయని పరిశ్రమల యాజమాన్యాలపై కార్మిక శాఖ అధికా రులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయా లని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీక రణను నిలిపివేసి వాటిని పరిరక్షించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవే ర్చా లని అన్నారు. ఈ నెల 25న జరిగే ధర్నాలో పరిశ్రమల కార్మికుల తోపాటు ఆర్టీసీ, విద్యుత్తు ఉద్యోగులు పాల్గొనా లని, 26న అంగన్ వాడీ, ఆశా కార్య కర్తలు, మధ్యాహ్న భోజన కార్మి కులు, గ్రామపంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ, రవాణా, హ మాలీ, బీడీ తదితర రంగాల కార్మికులు పెద్ద సంఖ్య లో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బండారు శ్రవణ్‌కుమార్, రైతు సంఘం నాయకుడు బండారు శ్రీరా ములు, వ్యవసాయ కార్మిక సంఘం మం డల కార్యదర్శి గాడి శ్రీనివాస్, దండ బోయిన శ్రీశైలం, గుగులోతు భాస్క ర్, నజీర్, లోకదాస్ శ్రీధర్, గుండెగల్ల బాల రాజు, కుంట యాదగిరిరెడ్డి, ఆకు నూరి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

రాగా మూవీస్ - సన్ అఫ్ కనకదుర్గమ్మ

పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు,

హైద్రాబాద్ అక్టోబర్ 22(ప్రజాకలం ప్రతినిధి)

విజయవాడకు చెందిన లంకా శివ శంకర్, తిలోత్తమలు సంయుక్తంగా నిర్మించిన రాగా మూవీస్ - సన్ అఫ్ కనకదుర్గమ్మ ఈ చిత్రం యొక్క పోస్టర్



ను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, బిజెపి సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ ఇంచార్జ్ పాలకుర్తి శేషగిరిరావులు లాంచ్ చేసి దర్శక నిర్మాతలకు అభినందనలు తెలిపారు.టైటిల్ రోల్ ను లయ చక్కగా పోషించారని , ఆమె కెరియర్ లోనే 'కనకదుర్గమ్మ' రోల్ మంచి టర్నింగ్ పాయింట్ అవుతుందని చెప్పారు. అనురూప్ కతారి, ఆకాంక్ష త్యాగరాజన్ హీరో హీరోయిన్లు గాను కృష్ణ భగవాన్, వివిన్ ఆదిత్య, జయలలిత, జబర్దస్త్ అప్పారావు, రైజింగ్ రాజు ఇతర తారాగణంగా నటించిన ఈ చిత్రం అన్ని హంగులను పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలిపారు.కథ: కాకర్ల గోవర్ధన్ రావు,మాటలు: చైతన్య.కె.వి ప్రసాద్, మ్యూజిక్ : శ్యామ్ కె ప్రసన్, ఫైట్స్ : లంకా రాజేష్, పాటోగ్రఫి: కె.వి ప్రసాద్, సహ నిర్మాతలు : హరిషా, రోజారమణి, సుభాషిణిరెడ్డి నిర్మాతలు : లంకా వాణి శంకర్ , తిలోత్తమ. సమర్పణ : తిలోత్తమ. ప్రొడక్షన్స్, క్రియేటివ్ హెడ్ : ఎల్.శశిధర్ స్క్రీన్ ప్లే దర్శకత్వం : ఎల్ దుర్గా ఫణిదర్.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, అక్టోబర్ 22 (ప్రజాకలం): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోలి పింగల్ రెడ్డి ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న నాయకుడని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, తనను నమ్ముకున్న వారి వెన్నంటి ఉండటం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి ఆదరాభిమానాలను పొందుతున్నారని తెలిపారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పింగళి అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోయిన్, ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, పొట్ట నవీన్, కాసుల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి,

అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి


తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలి-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

బొమ్మలరామారం,అక్టోబర్ 22 (ప్రజా కలం)

తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.
మునగ సాగు విధానం,నీటి వినియోగం,ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యతకు సంబంధించిన అంశాలను రైతులకు వివరించారు గురువారం రోజున జిల్లా కలెక్టర్ బొమ్మలరామారం మండలం,సోలిపేట గ్రామంలోని విజయలక్ష్మి అనే రైతు క్షేత్రంలో వీబీ జీ రాంజీ పథకం ద్వారా 1.5 ఎకరాల్లో 1500 మునగ సాగు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉద్యాన శాఖ నుండి మూడు ఎకరాలకు రాయితీ పై డ్రిప్పు పరికరాలు మరియు మునగ మొక్కలు సిఓఈ జీడిమెట్ల ఉద్యాన శాఖ నుండి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి భూగర్భ జలమట్టాలు తక్కువగా ఉన్నందున భవిష్యత్తులో నీటి కొరత అయ్యే పరిస్థితులను ముందుగానే దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నీటి లభ్యత తగ్గిన సందర్భాల్లో పంటలకు తగినంత నీరు అందక దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని సూచించారు.తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.మునగ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా నీటి కొరత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు



తీసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని రైతులు పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భిక్షపతి,జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. హేమలత,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి, బొమ్మలరామారం మండల తహసిల్దార్ పి. రాధ,ఎంపీడీవో డి. శ్యామల,రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ నాయక్,సోలిపేట గ్రామ సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి, ఏపీఓ శ్రీలక్ష్మి ,ఈసీ,టి ఏ,హెచ్ ఓ కవిత,సోలిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ,వార్డు సభ్యులు పూడూరు ఆంజనేయులు గౌడ్,ఎఫ్ ఎ చారి,మొరింగా మిషన్ సిబ్బంది,దీశాలి ఎఫ్ పి ఓ సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు సంక్షేమం.. అభివృద్ధికి ప్రాధాన్యం!

- ఏడాది పాలనలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ముద్ర.

- విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి.

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 22 (ప్రజా కలం ప్రతినిధి) :

జిల్లాలో నంక్షేమ వథకాలు అర్హులకు అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుకు సాగుతున్నారు. 2025 అక్టోబరు 23న బాధ్యతలు స్వీకరించిన ఆమె ఏడాది పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు, అర్హులకు సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పనుల వేగం పెంచుతున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏడాదిలో 3 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేశారు.

విద్యకు ప్రాధాన్యం..

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థుల హాజరు, బోధన, భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారు. బాలికల వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఫ్రీజర్లు, ఇతర మౌలిక వసతులు కల్పించారు. జిల్లాలో 586 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధితో పాటు పోషకాహారంపై అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.



వైద్య సేవలపై నిఘా...

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, గర్భిణుల సంరక్షణపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. 2025 అక్టోబరు నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ వైద్య సంస్థల్లో 3,344 ప్రసవాలు జరిగాయి. గర్భిణుల నమోదు 95 శాతానికి చేరింది. టీబీ బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ చేయించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగం తగ్గించే పంటల సాగును ప్రోత్సహిస్తున్నారు. వరికి ప్రత్యామ్నాయంగా పప్పుదినుసులు, కూరగాయలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో కొత్తగా 700 ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి ఊతం...

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయం, 80 అడుగుల రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగవంతం చేస్తున్నారు. గుడి చెరువు సుందరీకరణ, నాంపల్లి గుట్టపై విమానం ఏర్పాటు వంటి పర్యాటక అభివృద్ధి పనులపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అలాగే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, ధాన్యం నిల్వకు గోదాముల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులను సమ స్వయం చేస్తూ పనుల పురోగతిని సమీక్షిస్తు న్నారు. విద్య, వైద్యం నుంచి సంక్షేమం, వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిపాలన కొనసాగుతోంది.



నాయిని నరసింహారెడ్డికి ఘన నివాళి

వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 22(ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ తొలి హోం, కార్మిక శాఖ మంత్రి, దివంగత నాయిని నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని బాగ్‌లింగంపల్లి లంబాడీ తండాలో ఘనంగా నిర్వహించారు. నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీ.ఎస్.ఆర్. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో, ప్రజా సేవలో నాయిని నరసింహారెడ్డి చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ శ్రీనివాస్ రావు, నాగేష్ ముదిరాజ్, నాయిని దేవేందర్ రెడ్డి, యువ నాయకులు ముఠా జైసింహా, బీఆర్ఎస్ నాయకులు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్, కల్వ గోపి, సిరిగిరి కిరణ్, నేత శ్రీనివాస్, ఆర్. వివేక్, భిక్షపతి యాదవ్, బాలరాజ్ గౌడ్, రాజు గౌడ్, సోమన్, కుమార్ నాయక్, మాచకుర్తి ప్రభాకర్, భిక్షపతి, రాకం సత్యనారాయణ, వెంకటేష్, అరుణ్, అమిత్, ఆయాజ్, అద్నాన్, మహేందర్, అరవింద్, జయదేవ్, డాన్సర్ మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదరకు కాట దసరా శుభాకాంక్షలు

- విజయదశమి వేళ మంత్రిని కలిసిన పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్..



పటాన్‌చెరు, అక్టోబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

విజయదశమి వర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నందర్భంగా మంత్రికి విజయదశమి వండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని కాట శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

రైతుల పంట నష్టానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం

- బూరుపల్లిలో ఎండిన పంటలను పరిశీలించిన హరీష్ రావు

-కరువు మండలాలు ప్రకటించి రైతులను ఆదుకోవాలి.

- చివరి దశ పంటలకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

గజ్వేల్:22 అక్టోబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుపల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల





ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గాయని ఆరోపించారు. విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు జనరేటర్లపై ఆధారపడుతూ అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు.సాగునీటి ప్రాజెక్టుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని వినియోగించి పంటలను కాపాడాలని, చివరి దశలో ఉన్న పంటలకు కనీసం మరో 20 రోజులపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గతంలో కరోనా సమయంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు అండగా నిలిచిందని పేర్కొంటూ,ప్రస్తుత కష్టకాలంలో విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని కోరారు. బడ్జెట్‌లో ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పండుగ సాయన్నకు అధికారిక గౌరవం

-ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటుకు సీఎం సానుకూలం..

పటాన్‌చేరు, అక్టోబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న ముదిరాజ్ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చడం, ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన 174వ పండుగ సాయన్న జయంతి వేడుకలకు సీఎం హాజరై నివాళులర్పించారు. పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన చరిత్రకు దక్కిన గొప్ప గౌరవమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పోరాట యోధుల చరిత్రను గుర్తించి, వారి స్ఫూర్తిని యువతకు అందించడంలో సీఎం చొరవ అభినందనీయమని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని బహూకరించారు. పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలిచి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న జీవితం సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని నీలం మధు పేర్కొన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేయడం ద్వారా సామాజిక చైతన్యం, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, ఎంపీలు, ముదిరాజ్ సంఘాల నాయకులు, పలువురు పాల్గొన్నారు..



95 ఏళ్లకూ తగ్గని క్రీడా జోరు

- 95 ఏళ్ల వయసులోనూ బంగారు పతకం..

- భారతీనగర్ క్రీడాకారుల జాతీయ స్థాయి ఘనతపై ఆదర్శ్ రెడ్డి అభినందనలు..



పటాన్‌చెరు, అక్టోబర్ 22 (ప్రజా కలం) ప్రతినిధి

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించి భారతీనగర్ డివిజన్‌కు గర్వకారణంగా నిలిచిన సీనియర్ క్రీడాకారులను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అభినందించారు. కోయంబత్తూరులోని నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఐదో జాతీయ వెటరన్స్ క్రీడా పోటీల్లో 35 నుంచి 95 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు. ఈ పోటీల్లో 95 ఏళ్ల వెంకట్ రామయ్య సుత్తి విసురు విభాగంలో బంగారు పతకం సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 85 ఏళ్ల శామ్యూల్ రజత పతకం, దేవేంద్ర చారి సుత్తి విసురులో కాంస్య పతకం సాధించారు.

బలయ్య డిస్కస్ త్రోలో, పాటి సత్యనారాయణ నడక పోటీల్లో, 45 ఏళ్ల సంధ్య షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్నారు. సీహెచ్ రాములు, స్వర్ణ, బలరాజ్, సరిత తదితరులు ఇతర అథ్లెటిక్స్ విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.

ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, వయస్సు క్రీడలకు అడ్డంకి కాదని, 95 ఏళ్ల వయస్సులోనూ వెంకట్ రామయ్య బంగారు పతకం సాధించడం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణ, క్రీడలపై ఆసక్తి ఉంటే ఏ వయస్సులోనైనా విజయాలు సాధించ వచ్చని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి డివిజన్‌కు పేరు తీసుకొచ్చిన క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com